

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

గురువారం 01-01-2026 పేజీలు : 18





# విశాఖ అభివృద్ధే మా ధ్యేయం




6వ పేజీలో

● 2026 లో దేశంలోనే మొదటి ర్యాంక్ వచ్చేలా కృషి ● 2025 లో అనేక పనులకు శ్రీకారం ● గ్రేటర్ పరిధిలో ప్రజా క్షేమామం ● గడిచిన ఏడాదిలో జీవీఎంసీ ఘనమైన అభివృద్ధి ● ప్రజలందరూ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జీవీఎంసీ కమిషనర్,మేయర్**

## విశాఖ వేదిక గా

# న్యూ ఇయర్ వేడుకలు..



- 2026 కొత్త సంవత్సరం స్వాగతం పలికిన యువత
- కేరింతలతో సంబరాలు
- తీరం మొత్తం సందడి వాతావరణం

3వ పేజీలో

2 లో

# నత్త పెట్టిన రచ్చ..!

- ఉద్రుతం అవుతున్న అప్పన్న ప్రసాదం వ్యవహారం
- తమ తప్పు లేదంటున్న సింహాచల ఆలయ సిబ్బంది
- కావాలని పులిహారలో నత్త అంటూ ప్రచారం
- వీడియో అప్లోడ్ చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు
- ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని నిలదీస్తున్న వైసిపి నాయకులు






# ఆర్మ్‌డ్ రిజర్వ్ పరేడ్ ను పరిశీలించిన సీపీ



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ ఆర్మ్‌డ్ రిజర్వ్‌ను నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, బుధవారం సందర్శించి, ఇన్‌స్పెక్షన్ పరేడ్‌ను పరిశీలించారు.బుధవారం ఉదయం ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో నిర్వహించిన ఈ పరేడ్‌లో సిబ్బంది టర్న్ అవుట్‌ను పరిశీలిస్తూ, పరిశీలన వాహనంలో నుంచి క్షుణ?ంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందరరేగా డాగ్ స్క్వాడ్ పనితీరును పరిశీలించిన కమిషనర్, సిబ్బంది నిర్వహించిన లాఠీ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, పీఈటీ, బ్యాండ్, వెపన్ స్కిప్పింగ్ అండ్ అసెంబ్లింగ్ వంటి అంశాలను పరిశీలించి అభినందించారు. అనంతరం దరారే నిర్వహించి సిబ్బంది నుంచి పలు వినతులు స్వీకరించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో నగరంలో మరిన్ని ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర శాంతి భద్రతల పరిరక్షణలో సిబ్బంది అందరూ మరింత ద ృఢ సంకల్పంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తాను అందించిన ఫోన్ నంబర్ 79950 95799 ద్వారా నేరుగా సంప్రదించాలని తెలిపారు. సిబ్బంది తమ సలహాలు, సూచనలు కూడా తెలియజేయాలని కోరారు.చివరిగా పోలీసు సిబ్బందికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# కార్యకర్తలకు ఉత్తమ సుపరిపాలన సర్టిఫికెట్లు అందజేసిన గంటా



**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీలోని నివాసంలో సుపరిపాలన ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు జీవీఎంసీ 1, 2, 3, 4, 5, 7, 98 వార్డులకు చెందిన 40 మందికి ఈ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కోటి సభ్యత్వాలు గల రాజకీయ పార్టీగా టీడీపీని నిలబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటారన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా టీడీపీలో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందని తెలియజేశారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు టీడీపీలో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పి.వి. నరసింహం, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# నత్త పెట్టిన రచ్చ..!

**ఆలయ అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహం!**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

సింహాచలం ప్రసాదంలో నత్త వ్యవహారం మరింత రాజుకుంది. కావాలని హోలియా ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసిన ప్రయత్నం అంటూ ఆలయ సిబ్బంది ఒక పక్క చెబుతుంటే, మరో పక్క వైసీపీ నేతలు ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమని దుయ్యబడుతున్నారు. ఈ వ్యవహారం మూడు రోజులుగా నడుస్తోంది.సింహాచలం లో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భార్యాభర్తలు తమ పరిశోధనలు నత్త ఉంది అంటూ ఫోటో తీసి దానిని సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది. అయితే అప్పటికే ఆలయ సిబ్బంది నచ్చ చెప్పడంతో వారు తమ వీడియోను డిలీట్ చేయడం జరిగింది.అయితే అప్పటికే చాలామంది ఆ వీడియోను డౌన్లోడ్ చేసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండడం జరుగుతుంది.

దీంతో వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా కుదిపేసింది.అధికార పక్షం అలాగే విపక్షాల మధ్య ఈ నత్త పెద్ద చిచ్చు పెట్టింది.మూడు రోజుల నుంచి వైసీపీ నాయకులు వ్యవహారంపై తమ వాయిస్ ను గట్టిగా చెబుతున్నారు.అయితే ఆలయ సిబ్బంది కానీ లేదా అధికారపక్ష నేతలు గాని దీనిపై వెంటనే స్పందించలేదు.మరుసటి రోజు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస స్పందించి ఒక యూట్యూబర్ కావాలని చేసిన పనని, ఎన్నడు ఇటువంటి సంఘటన జరగలేదని , ఇప్పటికే విచారణకు ఆదేశించడం జరిగిందని, వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై అది తప్పని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది.ఇదిలా ఉండగా సింహాచల దేవస్థానం కూడా ఈ విషయంపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.సింహాచలం ప్రసాదం పులిహోరలో నత్త వచ్చే అవకాశం లేదంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. సింహాచలం ప్రసాదంలో నత్తం టు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలియజేయడం జరిగింది.అయితే మరోపక్క మాత్రం వైసిపి నేతలు ఈ వ్యవహారంపై గట్టిగానే స్పందిస్తున్నారు.ప్రశ్నిస్తే కేసులు పెడతారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.ఇదే సంఘటన వైసీపీ ప్రభుత్వంలో జరిగి ఉంటే టిడిపి ,జనసేన నాయకులు నానా యాగి చేసేవారని అక్కడ తప్పు జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తుంటే దానిని తప్పించుకోవడానికి బాధితులపైన ఆరోపణలు చేస్తూ వారి పైన పోలీస్ కేసులు ఎలా పెడతారంటూ ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు.అంటే కూటమి ప్రభుత్వంలో ఈ తప్పు జరిగిన ప్రజలు ప్రశ్నించకుండా ఉండాలని ఇలా పోలీస్ కేసులు అంటూ భయ పెడతారా అని ధ్వజమెత్తుతున్నారు.పులిహోరలో నత్త వచ్చిందని ఇకమీదట ఇటువంటి సంఘటన జరగకుండా జాగ్రత్త పడమని ఆ భక్తులు వీడియో తీసి చెప్పడం జరిగిందన్నారు.ఇప్పుడు అక్కడ తప్పు జరిగింది అని చెప్పడమే పెద్ద తప్పు అయినట్లు ఉందని వైసీపీ నేతలు మండిపడుతున్నారు.భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నేరుగా బాధితుల పై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.చేసిన తప్పులను సరిదిద్దుకోవడం మానేసి భక్తులను భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని వైసీపీ నేతలు స్పష్టం చేశారు.ఇదివరకే ఈ సంఘటనపై వైసీపీ అధికార ప్రతి కొండా రాజీవ్ గాంధీ స్పందించి దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ విషయంలో తాము రాజకీయం చేయడం లేదని, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్న చర్యలు తీసుకోవాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.అలాగే మరో వైసిపి నేత చిన్న శ్రీను మాట్లాడుతూ ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్య చర్యని దుయ్యబట్టారు.ప్రశ్నించే వాళ్ళని జైలులో పెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు.ఇప్పటికే సింహాచలం దేవస్థానంలో పనిచేస్తున్న సిబ్బందిపై అనేక ఆరోపణలు ఉన్నట్లు చెప్పారు. ఆలయ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు మాట్లాడుతూ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి పులిహోర ప్రసాదంలో నత్త రావడంపై ప్రశ్నించిన భక్తులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమని అన్నారు. ప్రసాదం అపవిత్ర ఘటనపై ప్రశ్నించడమే తప్పు అయినట్లు భక్తులను తప్పుడు కేసులతో భయపెట్టడం దుర్మార్గమన్నారు. పైగా ఫిర్యాదు చేసినవారిపైనే కేసు నమోదు చేయడమనేది, బహుషా మన రాష్ట్రంలో తప్ప, ఎక్కడా జరగడం లేదన్నారు. ఎందుకంటే ఇక్కడ భారత రాజ్యాంగం కాకుండా, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రంలో ఇప్పటికే అన్ని ప్రధాన వ్యవస్థలు నిర్వీర్యం కాగా, ఆలయాల నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆలయాలను రాజకీయాలకు వేదిక చేయడంతో ఈ దుస్థితి దాపురించిందన్నారు. భక్తితో కళ్లకు అద్దుకుని, కళ్లు మూసుకుని ప్రసాదం తినే భక్తులు, ఇక నుంచి ఆ ప్రసాదాన్ని మొత్తం జాగ్రత్తగా చూసి కానీ, సేవించే పరిస్థితి రావడం అత్యంత బాధాకరమన్నారు.ఇక భక్తులు కూడా దేవస్థానం సిబ్బంది వ్యవహార శైలి పై మండిపడుతున్నారు.ఎప్పుడు కూడా ఇక్కడ ఇలాంటి సంఘటన జరగలేదని చెబుతున్న అధికారులు ప్రస్తుతం పులిహోరలో వచ్చిన నత్త విషయంపై తమ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ క్రమంలోనే నత్త వచ్చిందంటూ వీడియో పోస్ట్ చేసిన భక్తులపై కేసులు ఎలా పెడతారు అంటూ ప్రశ్నిస్తున్నారు.ఇలా భక్తులను భయపెట్టి, బెదిరించి చూడాలనుకోవడం అవివేకమని చెప్పారు.ఆంధ్రప్రదేశ్లో తిరుపతి దేవస్థానం తర్వాత అత్యంత పేరున్న సింహాచల దేవస్థానంలో ఇలా జరగడం విచారకరమని అంటున్నారు.ఈ వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు తిరిగి భక్తులపైనే కేసులు పెడుతూ ఉండటం ప్రభుత్వం ఎలా పని చేస్తుంది అని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని అంటున్నారు. ఇది చాలా దుర్మార్గమని పేర్కొన్నారు.ఈనెల 29న ఆ భక్తులు వీడియో పోస్ట్ చేసిన తర్వాత ఆ రెండో రోజు 30 తేదీన ఆలయంలో పూర్తిగా పులిహోరాన్ని భక్తులకు పంపిణీ చేయడం నిలిపివేశారని పేర్కొన్నారు. పులిహోరలో నత్త వచ్చిందన్న విషయం బాగా ప్రచారం కావడంతో ఈ విషయం మరింత పెద్దది కావడంతో ఈ కారణంతోనే రెండో రోజు ప్రసాదంలో పులిహోరను భక్తులకు ఇవ్వడం మానేశారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి.సింహాచల ప్రసాదం అంటే పవిత్రతకు, విశ్వాసానికి ప్రతి అని అలాంటి ప్రసాదంలో నత్త రావడం విచారకరమని పేర్కొన్నారు.అసలు ప్రసాదంలో నత్త వచ్చే ఆకర్షణ లేదంటూ భక్తులే ఆ పులిహోరలో నత్త వేసి దేవస్థానం పేరును అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నించారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , అలాగే ఆలయ సిబ్బంది చెప్పడం విచారకరమని అంటున్నారు.వీడియో పోస్ట్ చేసిన భక్తులను ప్రతిపక్ష పార్టీకి చెందిన వాడిగా కూడా ముద్ర వేసి కావాలనే వారు ఈ పని చేశారని అధికార పక్ష నేతలు ఆరోపించే అవకాశాలు లేకపోలేదని మరొక పక్క వైసీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు.అక్కడ తప్పు జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్న దానిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపే వారిపై పోలీసులకు పెడుతూ భయపెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునే ధోరణిలో వ్యవహరించకుండా ప్రసాదంలో నత్త రావడానికి గల కారణాలను తెలుసుకొని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అటు వైసీపీ నేతలు అలాగే హిందూ సంఘాలు ఇటు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పోర్ట్ లో అగ్నిమాపక, రోడ్ స్వీపింగ్ మెషిన్లు ప్రారంభించిన డిప్యూటీ చైర్ పర్సన్



**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, అగ్నిమాపక కేంద్రంలో నూతనంగా సమకూర్చుకున్న రోడ్ స్వీపింగ్ మెషిన్ మరియు మల్టీపర్పస్ ఫైర్ టెండర్‌ను బుధవారం డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి రోష్ని అపరాంజి కొరాటి ప్రారంభించారు. రూ.3.85 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న మల్టీపర్పస్ ఫైర్ టెండర్ లోడ 6 కిలోలీటర్ల నీటి ట్యాంక్, 200 లీటర్ల ఫోమ్ కంపౌండ్, 100 కిలోల డ్రై కెమికల్ పౌడర్ (డీసీపీ), 45 కిలోల కార్బన్ డయాక్సైడ్ తో పాటు అత్యవసర పరిస్థితుల కోసం అవసరమైన ఆధునిక పరికరాలు ఏర్పాటు చేశారు. ఇక రోడ్ స్వీపింగ్ మెషిన్‌ను పోర్ట్ పరిధిలోని అంతర్గత రహదారులపై ఏర్పడే దుమ్ము, చెత్త, స్పిల్లేజ్ తదితరాలను శుభ్రం చేయడానికి వినియోగించనున్నారు. రూ.4.69 కోట్ల వ్యయంతో ఈ యంత్రాన్ని కొనుగోలు చేయగా, 36 నెలల కాలానికి వార్షిక నిర్వహణ పొందుపరచబడి ఉంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యంత్రం గంటకు 20,000 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో అన్ని దిశల్లో శుభ్రపరిచే సామర్థ్యం కలిగి ఉంది. పోర్టులో ఇప్పటికే అందుబాటులో ఉన్న, మూడు రోడ్ స్వీపింగ్ యంత్రాలకు అదనంగా ఇది చేరింది. పోర్ట్ పరిసర ప్రాంతంలో దుమ్ము , కాలుష్య నియంత్రణకు ఇది మరింత దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో అరుణ్ ప్రసాద్.టి, ఐఈఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, పోర్ట్ విభాగాధిపతులు సీనియర్ అధికారులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ వేదిక గా న్యూ ఇయర్ వేడుకలు..



**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** విశాఖలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా విశాఖపట్నం నగరం 2026 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికింది. బీచ్ రోడ్ కేంద్రంగా నగరమంతా సంబరాల సందడి నెలకొంది. ముఖ్యంగా బీచ్ రోడ్డులోని ప్రముఖ హోటళ్లు, రిసార్ట్‌లు, క్లబ్‌లు యువతతో కిటకిటలాడాయి. స్టార్ హోటళ్లలో లైవ్ మ్యూజిక్, డీజే నైట్లు, ప్రత్యేక డిన్నర్‌లు, ఫైర్‌వర్క్‌లతో వేడుకలు అంబరాన్ని తాకాయి. బుధవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే నగరవ్యాప్తంగా కేక్ కటింగ్‌లు, శుభాకాంక్షల మార్పిడి, కేరింతలతో యువత ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. బీచ్ రోడ్డుపై గుంపులుగా చేరిన యువత కొత్త సంవత్సరానికి నినాదాలు చేస్తూ, సంబరాలు చేసుకున్నారు. సముద్ర తీరంలో వెలుగుల కాంతులతో పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు, శాంతి భద్రతల దృష్ట్యా విశాఖ నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. కొన్ని ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, వాటిని పాటిస్తూ ప్రజలు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. మొత్తంగా విశాఖ నగరం నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహం, ఆనందం, సందడితో కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికింది.

# నూతన సంవత్సర వేడుకలలో భాగంగా
# భీమిలిలో తనిఖీలు నిర్వహించిన ఏసీపీ అప్పలరాజు





**భీమిలి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకలలో భాగంగా భీమిలి లో ఉన్నటువంటి హోటల్స్, రిసార్ట్స్ లలో నార్త్ సబ్ డివిజన్ ఏసిపి అప్పలరాజు, భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు కలిసి తనిఖీలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన ఉపేక్షించేది లేదని భీమిలి లో ఉన్నటువంటి హోటల్స్, రిసార్ట్స్ కు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు అనుకూలంగా నడుచుకొని నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు హోటల్స్, రిసార్ట్స్ లలో దొరికినట్లైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా హోటల్స్, రిసార్ట్స్ లలో పరిమితికి మించి సౌండ్ స్పీకర్స్ పెట్టకూడదని, స్విమ్మింగ్ పూల్ లో మద్యం సేవించే వారిని అనుమతించకూడదని పేర్కొన్నారు. అనుమతులు లేని హోటల్స్, రిసార్ట్స్ లలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని తెలిపారు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి హోటల్స్,రిసార్ట్స్ లలో ప్రత్యేక నిఘా ఉంచాలని స్థానిక భీమిలి పోలీసులను ఏసిపి అప్పలరాజు ఆదేశించారు.

# రూ.9.19 లక్షల
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 13 మందికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రూ. 9.19 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో బుధవారం అందజేశారు. అనంతవరం, అయినాడ, కణమాం, రామవరం, వెల్లంకి సహా జీవీఎంసీకి 3, 6, 8, 15, 98 వార్డులకు చెందిన వారు ఈమేరకు ఆర్థిక సాయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సమస్య ఎదుర్కొంటున్న వారు తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.వి. నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, బి.ఆర్.బి. నాయుడు, కురుమిన లీలావతి, మొల్లి లక్ష్మణరావు, ఎర్ర రాజు, బలిరెడ్డి మల్లికార్జునరావు, గరే గుర్నాథ్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియమకం

**– మేయర్ ను కలిసిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు**





**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు పరిష్కరించేందుకు, న్యాయపరమైన సేవలు అందించేందుకు నూతనంగా నియమించబడిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కృషి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో నూతనంగా నియమించబడిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులైన లగుజ భారతి, దొడ్డి చంద్ర శేఖర్, అప్పారి వెంకట గిరి బాబు, నెల్లి పైడి రాజు, కారి గోవింద రాజు, మిడతాన శాంతమ్మ, పోలవరపు అప్పల రాజు, నాలి శేషు కుమార్ లు మర్యాదపూర్వకంగా నగర మేయర్ ను కలిశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీలో నూతనంగా నియమించబడిన జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు జీవీఎంసీ ఆస్తులను కాపాడేందుకు, అలాగే జీవీఎంసీ పై ఉన్న కోర్ట్ కేసులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కృషి చేసి జీవీఎంసీ ఆస్తులను కాపాడాలని కోరారు. జీవీఎంసీ అభివృద్ధికి న్యాయపరమైన సేవలను, సలహాలను, సూచనలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మ, పర్యవేక్షకులు ఈటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సర్వేయర్ అప్పలనాయుడుకు పదవీ విరమణ సన్మానం



**తెర్లాం, డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్ గా పనిచేస్తున్న ఎం.అప్పలనాయుడు బుధవారం పదవీ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించి సత్కరించారు. తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉప తాసిల్దార్ గోంగాధ సత్యనారాయణ సమక్షంలో అతనిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా ప్రతి ఒక్కరికి పదవీ విరమణ సర్వసాధారణమైనప్పటికీ వారు చేస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. మండల సర్వేయర్గా తన బాధ్యతలను సక్రమంగానే నిర్వర్తించి అందరీ మన్ననలు పొందిన వ్యక్తిగా అభివర్ణించారు.

## పించను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, డిసెంబర్ 31: మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పించను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే ఆర్వివిఎస్కెకె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ప్రతీ నెల 1వ తారీకు సామాజిక భద్రత కోసం వృద్ధులు, వితంతులు,వికలాంగులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఈ నెల ఒకరోజు ముందుగానే పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసనసభ్యులు బేబీనాయన బొబ్బిలి పట్టణం 5వ వార్డులో టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛను అందజేశారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ అద్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, నంబియార్ వేణుగోపాల రావు, 5వ వార్డు కౌన్సిలర్ హైమవతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల అనుమతి లేకుండా వేతనం నుంచి చందా కట్ చేయడం తగదు



**నెల్లిమర్ల, డిసెంబరు 31, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల జూట్ మిల్ యాజమాన్యం క్రిస్మస్ సందర్భంగా గుర్తింపు లేని కార్మిక సంఘానికి కార్మికుల వేతనాల నుంచి రూ.200 చందా కట్ చేయడం తగదని నెల్లిమర్ల జూట్ మిల్ కార్మిక సంఘం(ఇఫ్టూ అనుబంధం) అధ్యక్షులు నామాల తిరుపతిరావు అన్నారు. నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మికుల అంగీకారం లేకుండా, జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండా యాజమాన్య అనుకూల యూనియన్ కి సంక్రాంతి సందర్భంగా చందాల పేరిట కార్మికుల వేతనాల నుంచి విరుపుదల చేసి దోచిపెట్టడానికి పూనుకుంటుందని చెప్పారు. ఈ చర్యను కార్మికులు వ్యతిరేకించినా యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదని చెప్పారు. ఈ సమస్యపై డిప్యూటీ లేబరు కమిషనర్, నెల్లిమర్ల తహాశీల్దార్ కి వినతిపత్రం ఇచ్చామని చెప్పారు. జూట్ యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు, గౌరవాధ్యక్షులు కాళ్ల అప్పలసూరి, పెదగాడ రాజారావు, గురాన నరసింహులు, ఎ వెంకట రమణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంబగి



**తెర్లాం డిసెంబరు 31 మేజర్ న్యూస్ :** గోపాల వలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గొందాల వెంకటరావు సోదరుడు ఇటీవల అకస్మాత్తుగా మరణించిన సంగతి తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబగి వెంకట చిన్నప్పలనాయుడు బుధవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించారు సోదరుడు వరప్రసాద్ మరణం తీరని లోటు అని కుటుంబానికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇచ్చి అతను ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని కోరుకుని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన తో పాటు వైఎస్ఆర్సిపి మండల నాయకులు నర్సిపల్లి బాబ్జీరావ్ తెంటు సత్యం నాయుడు జడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు వైస్ .ఎంపీపీ చేపెనసత్యనారాయణ సుందరాడ కాగా నీ బూరిపేట పనుకు వలస రంగప్ప వలస ఆయా గ్రామ సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చడమే కూటమి లక్ష్యం

### – పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి

**భోగాపురం, జనవరి 1: మేజర్ న్యూస్ :** ఏదైతే కూటమి ప్రభుత్వంపై నమ్మకముంచి మాకు ఓటు వేసి గెలిపించారో అదే నమ్మకాన్ని ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. రామచంద్రపేట పంచాయతీ తోటపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామన్నారు. ఇదే కాకుండా ప్రతి పల్లెకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో స్వరూపారాణి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, నొడగల రాము, కొంగరాని. అప్పన్న,



సుగ్గు.పోలిరెడ్డి, బాకి గోవింద, సమ్మంగి సూరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎరుకల పాకలలో ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ




**బాడంగి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎరుకల పాకల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ఆదర్శవంతంగా నిర్వహించారు. ఎంపీటీసీ, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు, లక్ష్మీపురం సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగుల పింఛన్ మొత్తాలను గణనీయంగా పెంచిందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ప్రతినెల ఒకటో తేదీన ఉదయం 6 గంటల నుంచే అధికారులు పింఛనుదారుల ఇంటివద్దకే వెళ్లి, ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారి చేతుల్లోనే పింఛన్ నగదును అందించడం ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, 2026 నూతన సంవత్సరాన్ని రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలతో ఆహ్వానించాలనే సంకల్పంతో జనవరి 1న ఇవ్వవలసిన పింఛన్లను ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీన ఇంటింటికీ వెళ్లి అందించడంతో రాష్ట్రవ్యాప్తంగా ముందుగానే పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన అనంతరం 'సూపర్ సిక్స్' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని పాలవలస గౌరు కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు సామాజిక భద్రతకు బలమైన భరోసాగా నిలుస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు ప్రశంస పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట డిసెంబర్ 31 (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శృంగవరపుకోట నియోజకవర్గంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యూనిట్, బూత్ ఇంచార్జ్ లకు ×టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు శ్రీ.నారా లోకేష్ పంపించిన ప్రశంస పత్రాలను లక్కవరపుకోటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే లలిత కుమారి తన చేతుల మీదుగా బుధవారం అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న దానికి నిదర్శనమిదేనని గుర్తు చేస్తూ... తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి యువకుడికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని... నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులందరూ విస్తృతంగా మై టీడీపీ యాప్ వినియోగించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్లు నానిగిరి రమణాజీ, గనివాడ బంగారు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ జిఎస్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి గండి శ్రీరామ్ మూర్తి,ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, అనకాపల్లి చెల్లయ్య,క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,బొట్ట రమణ, హరి గోపాల్, గేదల అప్పలరాజు,ఈశ్వరరావు, మోపాడ చిన్నకృష్ణ, కారం అప్పారావు, శివ, మాజీ ఎంపిటిసి ఆడారి రమేష్,కర్రీ ఈశ్వరరావు,మోపాడ కోటి బాబు, పవన్ కుమార్ మరియు కూటమి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏళ్ల నాటి నిరీక్షణకు తెర..



**- ఇళ్ల పట్టాలతో పూర్తి హక్కులు - జీఓ 30తో పేదల సొంతింటి కల సాకారం - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - కంపోస్ట్ కాలనీ ఇకపై చంద్రన్న కాలనీ**

**శ్రీకాకుళం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఏళ్ల తరబడి ఇళ్లు నిర్మించుకుని, పన్నులు కడుతున్నా.. ఆ నివాసాలపై ఎటువంటి హక్కులు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఓ నెం.30 ప్రకారం క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలను మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కంపోస్ట్ కాలనీ పేరును 'చంద్రన్న కాలనీ'గా మారుస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పూర్తి అధికారాలు కల్పించేలా యువనేత లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆయన సహకారంతోనే జీఓ 30 తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో అధికారుల కృషి వల్ల తొలిసారిగా గ్రౌండ్ లెవల్‌లో విజయవంతం చేశామన్నారు. కొత్త ఏడాది కానుకగా ఈ పట్టాలు అందజేయడం సంతోషంగా ఉందని, ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం భూ సమస్యలను జటిలం చేసిందని, ప్రస్తుతం రెవెన్యూ సర్వే ద్వారా వాటిని పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఏడాదిలోగా రాష్ట్రంలో భూ సమస్యలన్నీ కొలిక్కి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ఇందుకోసం రెవెన్యూ అధికారులకు అదనపు అధికారాలు ఇచ్చామని గుర్తు చేశారు. నగరాభివృద్ధిపై మంత్రి మాట్లాడుతూ.. సూర్య మహల్ నుండి పెద్దపాడు వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, మరిన్ని రోడ్లను విస్తరించి శ్రీకాకుళం మాస్టర్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రథసప్తమి వేడుకలను ఏడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. గతేడాది ఫిబ్రవరిలో జీఓ వచ్చినప్పటికీ, ఆర్డీవో, ఎమ్మెల్యేల సమన్వయంతో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి పట్టాల పంపిణీ చేపట్టిన మొదటి కార్యక్రమం ఇదేనన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించామని, నగరంలోని మరికొన్ని కాలనీలకు కూడా ఈ పద్ధతిలో పట్టాలు అందజేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. 175 మందికి డీకేటీ పట్టాలు ఇచ్చామని, దీనివల్ల 40 ఏళ్లుగా పన్నులు కడుతున్న వారికి నేడు ఆస్తిపై పూర్తి హక్కు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలయాల్లో దొంగతనం చేసింది వీరే...!

**- ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- బంగారం, వెండి ఆభరణాలు రికవరీ - సిఐ, ఎం. శ్రీనివాసరావు**



**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట, పోలాకి సారవకోట, నౌపడ, సంతబొమ్మాలి, కాశీబుగ్గ మండలాల పరిధిలోని దేవాలయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి దొంగిలించబడ్డ సొత్తును బంగారం 28 గ్రాములు, వెండి 175 గ్రాములు రికవరీ చేశారు. నేరానికి సంబంధించిన పూర్తి వివరాలను నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో బుధవారం వెల్లడించారు. నరసన్నపేట మండలం గొట్టుపల్లి చెరువుగట్టు పై నివసిస్తున్న చేవూరి శేఖర్, మోతి జీవరత్నం, చింతాడ మధు అనే ముగ్గురు వ్యక్తులు ఊరు ఊరు తిరుగుతూ స్క్రాప్కుంటూ తిరిగి అమ్మకం చేస్తుంటారు. అలా తిరుగుతున్న సమయంలో ఊరు చివర ఉన్న దేవాలయాలను పరిశీలించి, ఎవరూ లేని సమయంలో దేవాలయాల యొక్క తాళాలను విరగగొట్టి వెండి బంగారం సామాన్లు దొంగలిస్తుంటారు. ఈ ప్రక్రియలోనే పోలాకి మండలం తెల్లవానిపేట గ్రామంలోని అసిరి తల్లి ఆలయం, గుప్పెడుపేట నీలమ్మ తల్లి ఆలయం, రెహమాన్ పురం అమ్మవారి ఆలయం, శివరాంపురం అసిరి తల్లి ఆలయం, మబగాం కాలనీ చెన్నమ్మ తల్లి ఆలయం, నౌపాడ రామాలయం, సంతబొమ్మాలి అమ్మవారి ఆలయం, నరసన్నపేట అమ్మవారి ఆలయం, సారవకోట వెంకటేశ్వర స్వామి గుడిలలో దొంగతనం చేసి 28 గ్రాముల బంగారము శతమానాలు, 175 గ్రాముల వెండి ఆభరణాలు దొంగిలించారు. ఈ ముగ్గురు ముద్దాయిలు వనవిష్ణుపురంలోని కోవెలలో దొంగతనం చేయడానికి వెళుతుండగా ఎస్సై పోలాకి రంజిత్ ఆధ్వర్యంలోని పోలీసులు పట్టుకొని బంగారము వెండి ఆభరణాలను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐఎం శ్రీనివాసరావు వెల్లడించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**- కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ఈఆర్**



**రణస్థలం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, వితంతువులు, వ్యాధిగ్రస్తులకు తదితర బలహీన వర్గాల వారికి గౌరవంగా ఆర్థిక భద్రత కల్పించే విధంగా మన కూటమి ప్రభుత్వం ప్రతినెల అర్హులైన పెన్షన్దారులందరికీ రూ. 4000/- రూపాయలు ఇచ్చి గౌరవిస్తుందని, అందులో భాగంగా రేపు 2026 కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని లబ్ధిదారుల సంతోషాల కొరకై ఒకరోజు ముందే అంటే బుధవారం గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం కూటమి ప్రభుత్వం బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిన కార్యక్రమం చేపట్టడం హర్షనీయమని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 63.12 లక్షల పింఛన్దారులకు ప్రతి నెల ఒకటో తేదీన రూ. 2743.99 కోట్లు కూటమి ప్రభుత్వం వెచ్చిస్తుందని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలియజేసి, స్థానిక శాసనసభ్యులు నడికుడి ఈశ్వరరావు , రణస్థలం ఎంపీడీవో, కూటమి నాయకులు, సంబంధిత ఉద్యోగస్తులతో కలిసి పెన్షన్ దారుల ఇంటి వద్దకి నేరుగా వెళ్లి పింఛన్ పంపిణీ విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు చేశారు. అలాగే ప్రతి ఒక్కరి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

## శ్రీకాకుళం

# సూపర్ సిక్స్ కాదు సూపర్ సిక్స్టీ అమలు చేశాం

**- ప్రజలందరికీ అభివృద్ధి సంక్షేమం అందుతుంది**

**- కూటమి 18 నెలల పాలన ప్రజాను రంజకం**

**- కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు**



**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు నరసన్నపేట పట్టణంలోని స్వగృహమునందు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 18 నెలల కూటమిపాలన ప్రధాన రంజకంగా కొనసాగిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమపాల్లో ముందుకు తీసుకెళుతూ కూటమి సర్కార్ అద్భుత పాలన అందించిందని, 2025 సంవత్సరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు పయనం చేస్తుందని అన్నారు. కూటమి సర్కార్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు మరో సూపర్ సిక్స్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేసిందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిందని, గత ప్రభుత్వం మధ్యలో వదిలేసిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రోడ్లను అభివృద్ధి పరచడం, స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం, తల్లికి వందనం, డీఎస్సీ ఉద్యోగ నియమకాలు, పోలీస్ నియామకాలు, ఇంటి వద్దకే పెన్షన్ అందజేత, ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు పెంపు, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల హామీలను, అభివృద్ధి పనులను శరవేగంగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న కూటమి పాలన పట్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే సాగుతున్నారని, కూటమి సర్కారు తెచ్చిన అభివృద్ధిలో నియోజకవర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధికి రాబోయే నూతన సంవత్సరం అందరికీ అన్ని విధాల మేలు చేయాలని, భోగి,సంక్రాంతి, కనుమ ఆనంద ఉత్సాహాలతో జరుపుకోవాలని, అష్టైశ్వర్యాలను ప్రజలందరికీ ఉండాలని కృష్ణం నాయుడు ఆకాంక్షించారు.

# నూతన సంవత్సరం అంతా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

**- వైఎస్ఆర్సిపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు**



**పలాస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఈ నూతన సంవత్సరం అంతా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు ఆకాంక్షించారు. పలాస నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. 2026 లో ప్రతి ఒక్కరికి దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజ స్థాపన సాధ్యమవుతుందని,ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని కోరారు. నూతన సంవత్సరంలో శాంతి,శ్రేయస్సు, ఉల్లాసం,సంతోషాలు విలసిల్లాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు,కొత్త అవకాశాలను అన్వేషించడానికి,నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త ఏడాది ప్రేరణ ఇస్తుందని బమ్మిడి దుర్యోధనరావు ఆకాంక్షించారు.

# విశాఖ అభివృద్దే మా ధ్యేయం

**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** గడిచిన సంవత్సరం లో అన్ని రకాలుగా జివిఎంసి లో అభివృద్ధి జరిగినట్టు మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరంనకు ఆహ్వానం పలుకుతున్న సందరరేగా అందరికీ ముందస్తు హృదయపూర్వక నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నట్టు తెలిపారు.మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయర్ గా పదవిని చేపట్టిన నాటి తనతో పాటు 97 మంది కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నగర ప్రజలకు అవసరమగు మౌళిక సదుపాయాలు కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియజేస్తున్నాను. 2025 లో సాధించిన ప్రగతిని, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2026 లో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తామని తెలియపరుచుచున్నాము. విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నగరంలో అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 8 జోనులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 10 జోనులుగా అనగా భీమునిపట్నం జోన్, మధురవాడ జోన్, ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్, పెందుర్తి జోన్, గాజువాక జోన్, అగనంపూడి జోన్, అనకాపల్లి జోనులుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ 1వ తేదీ జనవరి 2026 నుండి ఆయా జోనులలో కార్యకలాపాలు, సేవలు ప్రజలకు అందించడం జరుగిందిన్నారు.

2024-25 సంవత్సరంలో జీవీఎంసీ పరిధిలో 338.92 కోట్ల అంచనాలతో 1628 పనులను చేపట్టగా 1303 పనులను 221.22 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశలో ఉన్నవి. 2025-26 సంవత్సరంలో 657.39 కోట్ల అంచనాలతో 1667 పనులను చేపట్టగా 486 పనులను 82.75 కోట్లతో పూర్తి చేయగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నవి. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 జూన్ 21న ఆర్కే బీచ్ ప్రాంతంలో యోగాంధ్ర పేరుతో ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగ అనే నేపథ్యం గా నిర్వహించిన కార్యక్రమం ప్రపంచ స్థాయి గుర్తింపుని పొంది విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ అంతటా నెల రోజులపాటు ప్రజలు, యోగ ప్రియులు విరివిగా యోగా శిక్షణలో పాల్గొనగా ఒక్క విశాఖ నగరంలోనే 3 లక్షలకు పైగా యోగ దినోత్సవం నాడు ప్రజలు విశాఖ తీర ప్రాంతంలో పాల్గొనగా ప్రపంచ స్థాయి గుర్తింపుని విశాఖ దక్కించుకుంది. ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహణకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన పాత్ర పోషించిందని సగర్వంగా తెలియజేసుకుంటున్నాము. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సహకారంతో దేశీయ, ప్రపంచ పెట్టుబడుదారులకు ప్రాధాన్యత గల పెట్టుబడి గమ్యస్తానంగా ఆంధ్రప్రదేశ్ ను ప్రదర్శించే లక్ష్యంతో 2025 నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ మైదానం నందు భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం-2025 నిర్వహించింది. ఈ సమావేశానికి జీవీఎంసీ 64 కోట్ల 88 లక్షల అంచనా వ్యయంతో నగరంలో సుమారు 240 పనులు అనగా రోడ్లు, ఫుట్పాతులు, మ్యూరల్ ఆర్ట్స్, పెయింటింగు, పచ్చదనం, అందమైన మొక్కలు, ట్రాఫిక్ ఐలాండ్స్, జంక్షన్ల మెరుగుదలలు, నీటి ఫౌంటైన్లు మొదలగు సుందరీకరణ పనులను జీవీఎంసీ చేపట్టి సమావేశం విజయవంతం కావడానికి ప్రధాన భూమికగా నిలిచిందని తెలియజేస్తున్నాము. ఆపరేషన్ లంగ్స్ ద్వారా నగరంలో గల లేఔట్ ఓపెన్ స్పేసెస్ లో పార్కు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా 17 ఆస్తులను కాపాడి, 330 ఆస్తులకు ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించడం జరిగింది. రోడ్లను, జంక్షన్లను, ఫుట్పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న తాత్కాలిక దుకాణాలు ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా 6240 ఆక్రమణలను తొలగించి ప్రజలకు, వాహనాల రాకపోకలకు, ట్రాఫిక్ నియంత్రణకు సులభతరం చేయడం జరిగింది. ఈట్ రైట్ క్యాంపైన్ కింద 16 ప్రత్యేక షీ టీమ్స్ ను ఏర్పాటు చేసి హోటల్లు, రెస్టారెంట్లలో ఆహార పరిశుభ్రత, ప్రమాణాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై 1466 తనిఖీలు నిర్వహించి 1007 కేసులు నమోదు చేసి 7 లక్షల 7 వేల రూపాయలు జరిమానాలు విధించడమైనది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తున్న దుకాణాలపై 2727 కేసులు నమోదు చేసి 13 లక్షల 26 వేలరూపాయలు, వ్యర్థాలు బహిరంగంగా పడవేసిన 3,786 దుకాణాల పై 18 లక్షల 57 వేల రూపాయలు జరిమానా విధిస్తూ వారికి అవగాహన కల్పించమైనది. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు: విశాఖ నగరంలో వీధివిక్రయదారుల కొరకు, ఎస్ హెచ్ జి మహిళల జీవనోపాధిని మెరుగుపరుచుటకు ప్రస్తుతం మూడు స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లను మధురవాడ జోన్, ఆర్ఆర్ఆర్ సెంటర్ సమీపంలో సౌత్ జోన్ సెంట్రల్ పార్కు సమీపంలో, గాజువాక జోన్ దువ్వాడ ఫ్లై ఓవర్ వద్ద 14 కోట్ల అంచనా వ్యయంతో మాడ్యులర్ కంటైనర్ మోడల్ లో అన్ని మౌలిక సదుపాయాలతో 250 వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేయబడుతున్నాయి. విశాఖ నగర ప్రజల సహకారం, పారిశుద్ధ్య కార్మికులు, జివిఎంసి యంత్రాంగ విశేష కృషితో స్వచ్ఛ సర్వేక్షన్ 2024 వ సంవత్సరమునకు గాను జాతీయస్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ షహర్ ప్రత్యేక కేటగిరీలో జీవీఎంసీకి ప్రథమ స్థానం దక్కింది. అలాగే 5 స్టార్ రేటింగ్ ను మెరుగుపరచుకొని బహిరంగ మల, మూత్ర విసర్జన నియంత్రణలో, వాటర్ ప్లస్ ప్లస్ సర్టిఫికెట్ ను జీవీఎంసీ దక్కించుకుందని తెలియపరుచుచున్నాము. కాపులప్పాడ లో బయోమైనింగ్ పద్ధతి ద్వారా 11.32 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రీమీడియట్ చేసి 33.50 ఎకరాల భూమిని పునరుద్ధరించి 2000 మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగించే కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం జరుగుచున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్వర? ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతి నెల మూడవ శనివారం ప్రజల భాగస్వామ్యంతో నగరంలో నిర్వహించడం జరుగుచున్నది. పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాములను, రక్షణ, భద్రతకు వ్యక్తిగత రక్షణ పరికరాల ఉపయోగం, నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన హ్యాండ్ బుక్ ను అందించడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 36 వాహనాలు అందించడం జరిగింది. మాన్యువల్ స్కావెంజర్స్ లు, వ్యర్థాలను ఏరుకునేవారు మరియు వారిపై ఆధారపడిన వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ఆర్థిక సహాయం మరియు శిక్షణ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుచున్నది. నగరంలో సీజనల్ వ్యాధులను అదుపు చేయుటకు నియంత్రణ చర్యలను చేపడుతూ నిత్యం ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుచున్నది. నగరంలో 1772 పశువులను పట్టుకొని 15 లక్షల 34 వేల రూపాయలు జరిమానాలను వసూలు చేయడం జరిగినది. వీధి కుక్కలను నియంత్రించుటకు నిత్యం యాంటీబత్ కంట్రోల్ సర్జరీలు నిర్వహించడం జరుగుచున్నది. 2024-25 సంవత్సరంలో దాదాపు 6,800 పంతులను కాల్చి చంపడం అయినది. 18,767 పందులను పట్టుకోగా 12,020 పందులు మిగిలి ఉన్నవి. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 1,462 జననములు కాగా 1,389 మరణములు సంభవించినవి.

# ప్రసాదంలో నత్త పడిందని ప్రశ్నిస్తే కేసా?

**● పోలీసు కేసులతో భక్తులను ఎంతకాలం భయపెడతారు? ● వైయస్ఆర్‌సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఫైర్**




**మధురవాడ, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రసాదంలో నత్త పడిందని ప్రశ్నించిన భక్తులపై పోలీసు కేసులు నమోదు చేయడాన్ని వైయస్ఆర్‌సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) తీవ్రంగా ఖండించారు. విశాఖలోని సింహాచల దేవస్థానం పులిహోర ప్రసాదంలో నత్త కనిపించిన వ్యవహారంపై ఆయన స్పందిస్తూ కూటమి ప్రభుత్వ వైఖరి ప్రజాస్వామ్యానికి,భక్తుల మనోభావాలకు విరుద్ధమని మండిపడ్డారు.ప్రసాదంలో నత్త పడిన ఘటనపై భక్తులు ప్రశ్నిస్తే,వారి మీదే కేసులు పెట్టడం ఏ విధమైన న్యాయం? పోలీసు కేసులతో భక్తులను ఎంతకాలం భయపెడతారు? దేవాలయాల విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి.చేసిన తప్పును సరిదిద్దుకోవాలి గానీ,ప్రశ్నించిన వారిని అణచివేయడం సరైంది కాదు అని అన్నారు.భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా, అధికారుల తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.ప్రసాదంలో నత్త పడిన ఘటనలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.కానీ ఇందుకు భిన్నంగా, ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ప్రభుత్వానికి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా వారిపై కేసులు పెట్టడం కూటమి పాలనలో పరిపాటిగా మారింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.భక్తులపై పెట్టిన అన్ని కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన చిన్న శ్రీను “కూటమి పాలనలో ప్రశ్నించే హక్కు కూడా లేకుండా చేస్తున్నారా? ఇదేనా ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు. సింహాచలం దేవస్థానంలో గతంలో జరిగిన తప్పుల నుంచి కూడా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవడం లేదని విమర్శించారు.

# 13 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేత

**కార్పొరేటర్ కెల్లా, వార్డు అధ్యక్షులు ఏడువాక**



**ఆరిలోవ, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ ను తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డ్ టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, ఈస్ట్ జోన్ జోనల్ కమీషనర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో అర్హులైన వృద్ధులకు,వితంతువులకు, దివ్యాంగులకు రేపు ఒకటో తారీఖు కొత్త సంవత్సరం సందర్భంగా ఒక్క రోజు ముందుగానే అనగా 31 వ ఉదయం 7 గంటలకే ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న,పార్లమెంట్ అధికార ప్రతినిధి పాత్రకంద ధర్మారావు, సీనియర్ యల్లమిల్లి సురేష్, మహిళా అధ్యక్షరాలు మజ్జి రమణి,ఓశెట్టి గురుమూర్తి, పి ఐ బాలరాజు,పారిపిల్లి రామారావు, సోనాపురం సుధాకర్, చింతలపూడి నాగేశ్వరావు,మచ్చ జ్యోతమ్మ,కుర్రి లక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి సంక్షేమం చేరేలా కృషి చేస్తా

**: ఎమ్మెల్యే బండారు – తెనుగుపూడిలో పెన్షన్లు పంపిణీ**

**– చింతలపాలెంలో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన**



**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని తెనుగుపూడి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసి ప్రజలతో మమేకమయ్యారు. ఎన్టీఆర్ భరోసా వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు ఆర్థిక ఊరట లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సత్వరమే వీటి పరిష్కారానికి కృషి చేస్తానని ఫిర్యాదారులకు హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని గరిసింగి పంచాయతీ శివారు చింతలపాలెంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి 25 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని ఆర్ బ్ల్యూ ఎస్ అధికారులను ఎమ్మెల్యే బండారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పివిజి కుమార్, పి. సత్యవతి, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు, సర్పంచ్ సామాలు, రైవాడ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, గోర్రుపోటు రామ్మూర్తి నాయుడు, ఆవుగడ్డ సత్యవేణి, మండల కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, మాజీ కార్యదర్శి చరకాన సూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు, (జి కె) ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, పెంటకోట అప్పలనాయుడు, బండారు రామారావు, కొమర బాబురావు, సోమిరెడ్డి గోవింద, కాటిపాం సామాల నాయుడు, కిల్లి గోవింద, అల్లు శ్రీనివాసరావు, మతల రాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



**పాయకరావుపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాల బాబు,జనసేన నాయకుడు తోట నగేష్,గూటూరు శ్రీను పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెంకె శ్రీను,ఇంజరపు సూరిబాబు,ఆది రాజన్ తదితరులు పాల్గొన్నారు.పట్టణంలో కృష్ణ వీధి, శెట్టిబలిజ వీధి,పాత హరిజనవాడ,కొమ్మాన వారి వీధి లో జరిగిన పించన్ పంపిణీ కార్యక్రమంలో ముంజులూరి దుర్గాప్రసాద్, దొంగల శ్రీను,దువ్వ శ్రీను సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తా

**– మాకవరపాలెం మండలంలో విస్తృతంగా పింఛన్ల పంపిణీ చేసిన స్పీకర్ – జానకిరామపురం రోడ్డు నిర్మాణానికి రూ. 2.60 కోట్లు మంజూరు : స్పీకర్ అయ్యన్న**



**నార్సీపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. బుధవారం మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం, వజ్రగడ గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గ్రామంలోని ఇంటింటికీ స్వయంగా వెళ్లి, అవ్వాతాతలను, ఇతర లబ్ధిదారులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర కానుకగా ఒకరోజు ముందుగానే పింఛన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా 1వ తేదీన 63,12,039 మందికి పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. ఒక్క అనకాపల్లి జిల్లాలోనే 2,57,565 మందికి నెలకు రూ. 109.41 కోట్లు, నార్సీపట్నం నియోజకవర్గంలో 41,500 మందికి రూ. 17.73 కోట్లు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని వివరించారు. మాకవరపాలెం మండలంలో 9,961 మందికి నెలకు రూ. 4.28 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.గత ఏడాది లచ్చన్నపాలెం పంచాయతీలో స్మశానవాటికలు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల కోసం ఉపాధి హామీ పథకం కింద రూ. 12.41 కోట్లు వెచ్చించి 127 పనులు చేపట్టామని స్పీకర్ గుర్తుచేశారు. ఎమ్మెల్యే గ్రాంట్స్ ద్వారా సీసీ రోడ్ల కోసం రూ. 40 లక్షలు కేటాయించామన్నారు. వచ్చే ఏడాదికి మండలానికి రూ. 5.23 కోట్లు కేటాయిస్తున్నామని, అందులో లచ్చన్నపాలెం, వజ్రగడ పంచాయతీల అభివృద్ధి పనులకు రూ. 20 లక్షల చొప్పున నిధులు ఇస్తున్నట్లు ప్రకటించారు.రైతులు, ప్రజల సౌకర్యార్థం కొండలగ్రాహారం జంక్షన్ నుంచి లచ్చన్నపాలెం మీదుగా జానకిరామపురం వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ. 2.60 కోట్లు మంజూరు చేశామని, దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు. అలాగే దాలింపేట నూకాలమ్మ గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోతల అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న సూర్య చంద్ర, టిడిపి మండల అధ్యక్షులు ఆరువైపాత్రుడు, నాయకులు పోతల రాంబాబు, వజ్రగడ టిడిపి ఇన్చార్జ్ తమరాన అప్పలనాయుడు, వజ్రగడ టిడిపి పార్టీ అధ్యక్షులు వి ఎం ఎం రావు, ఇతర మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కీలకంగానున్న అడ్డురోడ్డు జంక్షన్ రెవిన్యూ డివిజన్





**– డివిజన్ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నూతనంగా ఏర్పాటు చేసిన అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ భవిష్యత్ లో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కీలకం కానుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం ఉదయం ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం సచివాలయ అదనపు భవనంలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తో కలసి ప్రారంభించారు. నూతన డివిజన్ కు ఇంచార్జి రెవిన్యూ డివిజనల్ అధికారి గా నియమించబడ్డ నర్సీపట్నం ఆర్ డి ఒ వి వి రమణ జిల్లా కలెక్టర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు కలలు నెరవేరిన రోజు ఇది అని, ప్రజల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మినిస్టర్ అనిత, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఈరోజు నుండే కార్యాలయం పనిచేయటం ప్రారంభిస్తుందన్నారు. పారిశ్రామిక వృద్ధిలో ఈ డివిజన్ కీలకం కానుందని, ఇప్పటికే డివిజన్లో గల నాలుగు మండలాలలో అనేక పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన అనుమతులు, భూసేకరణకు ఈ కార్యాలయం కీలకం కానుందని అన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన డివిజన్ గా దీనిని తీర్చిదిద్దాలన్నారు. డివిజన్ ప్రకటించిన వెంటనే కాజలయానికి భవనం సమకూర్చిన స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అడ్డు రోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హోంమంత్రి వంగలపూడి అనిత కృషి ఫలితంగా ఏర్పడిందని, ఈ ఖ్యాతి ఆమెకే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలలో అధిక అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. భవిష్యత్తులో ఈ డివిజన్ పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమ వస్తున్నాయని దాని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రజలు సహకరించాలని, అదేవిధంగా భూమి కోల్పోయిన వారికి ఉపాధి మొదటి ప్రాధాన్యతగా కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, సంక్షేమశీ అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, స్థానిక సర్పంచ్ కే సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.




## తెల్లవారుజామున అంపిలి నదీ తీరాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం అంపిలి గ్రామ సమీపంలోని నాగావళి నదీ ప్రాంతాన్ని సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ పరిశీలించారు. నదీ ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్థానికులను హెచ్చరించారు. నాటుబండ్లపై ఇసుకను రవాణా చేస్తున్నవారితో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలు ఉపయోగించి భారీ వాహనాలతో ఇసుకను తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట సీఐ ప్రసాద్, తహసీల్దార్ రాదకృష్ణ మూర్తి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట డిసెంబర్ 31మేజర్ న్యూస్ :** ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన ఐటీడీఏ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా రక్త పరీక్షలు చేయించాలని అన్నారు. ఫ్రైడే-డ్రైడే క్యాంపును నిర్వహించాలని అన్నారు. ముస్తాబు కార్యక్రమం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తరగతి గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.

పాఠశాలలో మొక్కలను పెంచాలని అన్నారు. విద్యార్థులకు మెనూ సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. గడువు ముగిసిన పాల ప్యాకెట్లను గాని, ఇతర తిండి పదార్థాలు గానీ విద్యార్థులకు ఇవ్వకూడదని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వండిన భోజనం రుచికరంగా ఉండాలని, అదే విధంగా భోజనం వృధా చేయకూడదని అన్నారు. అన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంటు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ లను క్లీనింగ్ చేయాలని సూచించారు. విద్యా ప్రగతి కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఎటిడబ్ల్యూవో మల్లికార్జునరావు, రాంబాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలల ఆరోగ్య భవిష్యత్తే ధ్యేయంగా డిఈఐసి సేవలు

### ఆర్.బి.ఎస్.కె.పిఓ డాక్టర్ జగన్ మోహన్



**పార్వతీపురం,డిసెంబర్31,మేజర్ న్యూస్ :** చిన్నారులకు ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించినప్పుడే భవిష్యత్ బలంగా ఉంటుందని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గల బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ సేవలపై సిబ్బందితో సమీక్షించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు డిఈఐసిలో చిన్నారులకు అందజేసిన సేవల వివరాలు, నివేదికలు, నిర్వహణ ప్రక్రియ, పురోగతి,ఇంకా మెరుగు పర్చుకోవాల్సిన అంశాలపై విశ్లేషించారు.సిబ్బంది వారీగా వారు నిర్వర్తిస్తున్న వైద్య సేవలు,ఎర్లీ ఇంటర్వెన్షన్, థెరపీలు,వైద్య పరీక్షలు,నిర్వహణ ప్రక్రియపై తెలుసుకొని బాలల ఆరోగ్యం మెరుగు,పర్యవేక్షణపై ఎక్కువగా ద ృష్టి సారించాలన్నారు. ఈ సందరరేగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ 4డిలు అయినటువంటి పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో జాప్యం,శారీరక మానసిక వైకల్యంతో ఉన్నవారికి డిఈఐసి కేంద్రంలో లో చికిత్స, పర్యవేక్షణ అందించడం జరుగుతుందన్నారు. 4డిలు గుర్తించే లక్ష్యంగా అంగన్వాడీ,పాఠశాల పిల్లలకు ఆర్.బి.ఎస్.కె హెల్త్ స్క్రీనింగ్ వైద్యారోగ్యశాఖ చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరానికి ఇప్పటివరకు కేంద్రంలో ప్రతీ రోజూ ఓపి ద్వారా 3209 మంది పిల్లలకు తనిఖీలు,పర్యవేక్షణ నిర్వహించడం జరిగిందనీ,పెదవి చీలిక,వంకర పాదాలు,గుండె(సిహెచ్.డి),కంటి సంబంధిత సమస్యలతో గుర్తించన 34 మందికి అనుసంధాన ఆసుపత్రుల ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు చేపట్టడం జరిగిందన్నారు. 4డి లతో ఉన్న వారిని త్వరగా గుర్తించి డిఈఐసి కేంద్రంలో తగు చికిత్స,పర్యవేక్షణతో పిల్లలకు ఆరోగ్యకర భవిష్యత్ తో అందజేయడంతో పాటు,వారి జీవన ప్రమాణాల మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్. భరత్ చంద్ర, డెంటల్ వైద్యులు డా. సౌజన్య,సైకాలజిస్ట్ క ృష?వేణి, ఆప్తోమెటిస్ట్ స్వాతి,ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ ప్రవంతి,ల్యాబ్ టెక్నీషియన్ రేవతి,స్టాఫ్ లక్ష్మీ,మంగ, ఆర్.కెఎస్.కె కౌన్సిలర్ భారతి,సోషల్ వర్కర్ మంగ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** దేశంలో విద్య నేర్పించిన గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఎమ్మార్ నగరం పాఠశాల గణిత ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన యోగి రెడ్డి రామకృష్ణ దంపతులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు. ఉద్యోగుల జీవితాల్లో పదవీ విరమణ అనేది ఒక భాగమని అన్నారు పదవీ విరమణ చేశాక పుట్టిని గ్రామానికి సమాజానికి సేవలందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అన్ని నెలల పదవీ విరమణ కంటే డిసెంబర్ 31 నపదవీ విరమణ చేసిన వారు ప్రత్యేకంగా గుర్తు ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టడంతో పాటు పదవి విరమణ చేసిన వారు కొత్త జీవితంలోకి అడుగు పెడతారని దాన్ని ఆనందమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి మండలం, తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగా వళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి మరియు శ్రీకోదండ రామస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమంను బుధవారం దేవస్థానం అధికారులు చేపట్టారు.శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను గ్రామపెద్దలు,దేవాదా యశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి 9,22,210 రూపాయలు, శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 23, 929 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం పాలకొండ డివిజన్ వచ్చిన ఎస్ రామారావు పర్యవేక్ష ణలో హుండీలు లెక్కింపు చేపట్టామన్నారు. ఈహుండీల లెక్కింపు కార్య క్రమంలో తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, టిటిడి ఎస్టి సభ్య లు,శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు,మార్కొండ మురళీ నాయుడు, గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన ఎంఈఓ పి.జోగారావు

### పిఆర్టియు నాయకులు బొత్స రవికుమార్, కొట్నాన మురళి



**గరుగుబిల్లి, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** 2026 నూతన సంవత్సరముకు సంబంధించిన పిఆర్టియు క్యాలెండర్ను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి.జోగారావు, మండల విద్యాశాఖ అధికారి(2) కె కొండలరావుతోపాటు పిఆర్టియు నాయకులు బొత్స రవికుమార్, కొట్నాన మురళీమోహన్, మూడడ్ల రామారావు ఏగేటి శంకర్రావు, గొట్టిపిల్లి శ్రీనివాసరావు తదితరులు 2026 నూతన సంవత్సరంకు సంబంధించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పిఆర్టియు యూనియన్కు సంబం ధించిన ఉపాధ్యాయులు గుల్ల శంక ర్రావు,బోను శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** పోలాకి, పొందూరు మండాలల్లో మాజీ స్పీకర్ , వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం బుధవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పోలాకి మండలం డోల గ్రామంలో డోల జగన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవలన డోల జగన్ మాతృమూర్తి విశాలాక్షమ్మ మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా పొందూరు మండలం తోలపి గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకులు పప్పల సింహాచలం ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**- నెల్లిపర్తిలో ఫించన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని పీయూసీ ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం నెల్లిపర్తి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రతీ నెలా ఫించన్ ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడికి దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్ పెంపుదల చేసి ఒక్క రోజు ముందుగానే పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పార్టీ నాయకులు శెట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిన నగరంపల్లి విద్యార్థి



**పలాస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి ఎల్.లిఖిత్ సాయి తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం లో జరిగిన కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీలలో 'వికసిత భారత్ కొరకు సుస్థిర మరియు హరిత ఇందన వనరులు' అనే పోస్టర్ ప్రెసెంటేషన్ లో తృతీయ బహుమతి సాధించాడు.ఈ విద్యార్థికి సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు గైడ్ టీచర్ గా వ్యవరించారు.బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లిఖిత్ సాయి తో పాటు శ్రీనివాసరావు ను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కుసుమూరు రమణ,ఎస్ఎంసీ చైర్మన్ బి.లక్ష్మిపతి,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## తెదేపా మండల విభాగం ఎస్సీ సెల్ అద్యక్షుడుగా చింతల

**కోటబొమ్మాళి, డిసెంబరు 31, మేజర్‌న్యూస్:** మండలం కురుడు పంచాయతీ, పాకివలస గ్రామానికి చెందిన చింతల సింహాచలం తెలుగుదేశం పార్టీ మండల విభాగం ఎస్సీ సెల్ అద్యక్షుడుగా నియమించ బడ్డాడు. ఈ మేరకు పార్టీ ఆదిష్టానం నుంచి ఉత్తర్వులు అందినట్లు ఆయన బుధవారం తెలిపారు. క్రమ శిక్షణ గల తెలుగుదేశం కార్యకర్తగా సేవలు అందించనందుకు గాను ఈ పదవి ఆయనకు దక్కింది. నా పై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు కేంద్రరాష్ట్ర



మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడులకు ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి ప్రభుత్వం నుంచి అందవలసిన పలు పతకాలు సంక్రమంగా అందేటట్లు క ృషి చేస్తానని ఈ సందరరేగా ఆయన తెలిపారు. ఆలాగే రాష్ట్ర కళింగ వైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు, పీఏసీఎస్ అద్యక్షురాలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష?, టిడిపి మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, కురుడు పంచాయతీ టిడిపి నాయకులు నాళ్ల అదినారాయణ (చిన్ని) తదితరులకు ఆయన క ృతజ్ఞతులు తెలిపారు.

## గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా



**ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం అక్కులపేట, శ్రీనివాసచార్యులపేట పంచాయతీ పరిధిలో గల గ్రామాలకు 24 గంటలు నిరంతర విధ్యుత్ సరఫరాను అందించడం జరుగుతుందని శ్రీనివాసచార్యులపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి అన్నారు. ఈ నిరంతర విద్యుత్ సరఫరా పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. విద్యుత్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాలకు 24 గంటల విద్యుత్ సరఫరాలను అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కు, విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. విద్యుత్తును పొదుపుగా వాడుకొని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం రాయితీపై సోలార్ రూఫ్ టాప్ అందిస్తున్నందున వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగరం సెక్షన్ ఏఈ బి. రవికుమార్, లైన్ మాన్ మీసాల రామస్వామి, మండల సర్వేయర్ బొడ్డేపల్లి బొడ్డేపల్లి గోవిందరావు, శ్రీనివాసచార్యులపేట మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరావు, ఉప సర్పంచ్ గుంటముక్కల శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ పైడి వెంకటరావు, వార్డ్ మెంబెర్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**ఆమదాలవలస, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపాల్టీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తమ్మినేని గీత, 13వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ తమ్మినేని విద్యాసాగర్ దంపతులు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది సంక్రాంతి సందర్భంగా దుస్తులను కార్మికులకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఏడాది కార్మికులందరికీ ఈ దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతీ రోజూ పరిశుభ్రతకు కృషి చేస్తున్న కార్మికులను ఆదుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. వార్డుల్లో పారిశుధ్య మెరుగుకు శ్రమిస్తున్న కార్మికులకు తగిన దుస్తులు పంపిణీ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.

## న్యూఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి




**అచ్యుతాపురం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలలో డిసెంబరు 31 రాత్రి, నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సిఐ చంద్రశేఖర రావు అన్నారు. బుధవారం ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఏ విధమైన న్యూ ఇయర్ ఈవెంట్లు, వేడుకలు, పార్టీలు నిర్వహించాలన్నా ఈవెంట్ల నిర్వహణలో పాల్గొనే జనసంఖ్య, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు ముందుగానే పోలీస్ శాఖకు తెలియజేయాలన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి ఈవెంట్లు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. న్యూ ఇయర్ సందరరేగా రాత్రి ఒంటి గంట తర్వాత ప్రజలు రోడ్లపై తిరగరాదని అలాగే ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని హెచ్చరిస్తూ, అటువంటి వారు పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్లు, డీజేలు తదితర శబ్ద కాలుష్యం కలిగించే పరికరాల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాల స్వాధీనం, డ్రైవింగ్ లైసెన్సుల రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సీసీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ న్యూ ఇయర్ వేడుకలను తమ తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ విజ్ఞప్తి చేశారు. చట్ట నిబంధనలను పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## గ్రామాలలో విస్తృతంగా పింఛన్ల పంపిణీ



**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్ధులు, వితంతువులకు, ప్రత్యేక ప్రతిభావంతులకు, ఒంటరి మహిళలకు వీరి జీవితాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మండలంలో శత శాతం పించన్ పంపిణీ పూర్తి అయినట్లు ఎంపీడీఓ ఎం వి సువర్ణ రాజు తెలిపారు. జనవరి 1 నూతన సంవత్సరం సెలవు దినం కావడంతో ఒక్కరోజు ముందుగానే ఉదయం నుంచే సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, కూటమి నాయకులు పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. ఏ. కొత్తపల్లిలో పెద్దాడ వెంకటరమణ, ఎం. అలమండలో పోతల పాత్రు నాయుడు, కలిగొట్లలో దొగ్గ దేముడు నాయుడు,తారువలో అల్లు సరోజ శ్రీనివాసరావులతో పాటు పలు గ్రామాల్లో కూటమి నాయకులు పెన్షన్లు అందజేశారు. దేవరాపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉయ్యాల చింతగడ్డ నీటి సంఘం చైర్మన్ గుల్లిపల్లి మురళి, గుల్లిపల్లి అర్జునరావు, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ వంజంగి సూర్యనారాయణ, అల్లు అబద్దం, గవిరెడ్డి సింహ, కిలాడీ జ్వాలా, అల్లు అబద్ధం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ పింఛన్లు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, డిసెంబరు 31, మేజర్‌న్యూస్:** పేదలకు భరోసా కల్పించే కార్యక్రమంలో భాగంగా అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు అందజేయడం తనకు ఎంతో సంత ృప్తినిస్తోందని   శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ప్రకాష్ నగర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందఠరేగా జనవరి 1వ తేదీ బదులు డిసెంబర్ 31వ తేదీన, ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో క ృష?మూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ , కళింగ వైశ్య కార్పోరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేశం నేతలు బోయిన రమేష్, తర్ర రామక్రిష?, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, మద్ది క్రిషా?రావు, మంగ రమణ, మెట్ట మోహనరావు, మూగి అచ్చెయ్యరెడ్డి, బొమ్మాళి శ్రీనువాస్, దేవాది సింహాద్రమ్మ, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రచ్చబండ స్టేజి దిమ్మ

**- జనసేన కాండ్రేగుల గాంధీ**



**మునగపాక, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామపంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో గ్రామ చెరువుగట్టు దగ్గర రచ్చబండ స్టేజి దిమ్మను జనసేన పార్టీ అధ్యక్షుడు కాండ్రేగుల గాంధీ తన సొంత నిధులతో నిర్మాణం చేయుటకు బుధవారం కాండ్రేగుల గాంధీ చేతుల మీదుగా భూమి పూజ ప్రారంభించారు, ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మూలపేట రామాలయం సంక్రాంతి సందర్భంగా రంగులు వేయుటకు, 30,000/ విరాళం అందజేశానని, అలాగే గంగాదేవి పేటలో ప్రజలు యువత కూర్చిన విధంగా రచ్చబండ స్టేజ్ ను, నా గురువర్యులైన, మన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో . నేను అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని అన్నారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఖ ఎ ౹ూ నరసింహా నాయుడు, ఖ . నాగేంద్ర,ఖ . వెంకట అప్పారావు,ఎ. నూకాలమ్మ,దీ. బాబ్జి గ్రామంలోని యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో భాగస్వామిగా శ్రీకాకుళం ఎదగాలి

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కేంద్ర మంత్రి**

**- ఆత్మీయ శుభాకాంక్షలు చాలు.. పూలు,బొకేలు వద్దు - 2025 విమానయాన శాఖలో అనేక కీలక సంస్కరణలు - అంతర్జాతీయంగా మూడవ అతిపెద్ద విమానయాన వ్యవస్థగా దిగాం - భవిష్యత్ లో మరిన్ని అద్భుతాలు సాధిస్తాం**



**శ్రీకాకుళం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ప్రజలందరి తోడ్పాటుతో 2025 అటు పౌర విమానయాన శాఖ, ఇటు శ్రీకాకుళం జిల్లాను ఎంతగానో అభివ ృద్ధి చేసుకున్నామని.. ఇదే మద్దతుతో.. రాబోయే నూతన సంవత్సరం కూడా మరిన్ని అధ్భుతాలు ఆవిష్కరిద్దామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ సందఠరేగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం దేశ అభివ ృద్ధి, ప్రజల సంతోషం, సమాజం ప్రగతి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను," అని ఆయన తెలిపారు . పౌర విమానయాన రంగంలో విశేష వ ృద్ధి సాధించామని, ప్రపంచంలోనే మిన్నగా.. మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన వ్యవస్థగా నిలచినట్టు స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కొత్త ఎయిర్ పోర్టులు, రన్ వేలు, టెర్మినల్ భవనాలు అనేకం ప్రారంభించామని, %ఖణూచీ% (ఉడాన్) పథకం ద్వారా చిన్న పట్టణాలకు కూడా వైమానిక కనెక్టివిటీ ని అందించగాలిగామని స్పష్టం చేశారు. .గ్రీన్ ఎయిర్‌పోర్ట్స్ మరియు సస్టైనబుల్ ఏవియేషన్ కోసం చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎయిర్ కనెక్టివిటి పెంచడానికి సన్నాహాలు చేస్తున్నామని, భోగాపురం విమానాశ్రయం ప్రారంభం అయ్యాక అభివ ృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా అభివ ృద్ధి పట్లకూటమి సర్కారు కట్టుబడి ఉందని.. ఇప్పటికే అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు కార్యరూపం దాల్చినట్టు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా మౌలిక వసతుల విస్తరణ, రహదారులు, నీటి వనరుల అభివ ృద్ధి కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, విద్య, ఆరోగ్య రంగాల్లో కేంద్ర నిధులతో పలు ప్రాజెక్టులు అమల్లో ఉన్నాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా దేశ అభివ ృద్ధిలో భాగస్వామిగా ఎదగాలని తన సంకల్పంగా చెప్పిన రామ్మోహన్ నాయుడు.. . ప్రజల ఆత్మవిశ్వాసం, సహకారం తోడు ఉన్నంత వరకూ.. అభివ ృద్ధి పరంగా కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంటూ.. వాటిని సాధిస్తామని స్పష్టం చేశారు. తనను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయ్యడానికి వచ్చేవాళ్ళు.. పూలు, పుష్పగుచ్చాలు అందించవద్దని కోరారు. అందరూ ఆనందంగా ఆంగ్ల నూతన సంవత్సరాదిని జరుపుకోవాలని అభిలషించారు.

## మునగపాక లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- బొడ్డేడ ప్రసాద్**



**మునగపాక, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం లో గల గ్రామాల రైతులుసంవత్సరంలో ఖరీఫ్ సీజన్ పూర్తి అయ్యి,రబీ సీజన్ మొదలైన నేపథ్యంలో మా ప్రాంతాల్లో వరి పంటను ఎక్కువగా సాగు చేస్తారని .ఇప్పటికే పూర్తిస్థాయిలో మండల వ్యాప్తంగా వరికుప్పలు నూర్చడం జరిగింది,కానీ ఇప్పటికీ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు మొదలుపెట్టలేదని అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు మునగపాక మండలం ప్రాంతంలోని రైతుల పండించిన వరి పంటను నిల్వ చేసుకునే గిడ్డంగులు లేని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు,తక్షణమే ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని కోరుతూమునగపాక తహసిల్దార్ పి సత్యనారాయణకి  వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్సిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగప్పలనాయుడు, కర్రీ పెద్దఅ బ్బాయి, ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి, కర్రీ మురళీ, మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు,గుంట్ల అప్పారావు, రాజాన బుజ్జిబాబు, ఆడారి కూర్మారావు, ఆడారి లక్ష్మణరావు, నరాల సత్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలు వృత్తికి గుర్తింపునిస్తాయి



**జలుమూరు, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీహెచ్ఎస్ లింగాలవలస పాఠశాలలో ఇంగ్లీష్ అసిస్టెంట్ గా పని చేసిన గార విశ్వనాథం పదవీ విరమణ సందఠమేుగా ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అయిన జీవీ రమణ సన్మాన పత్రమును, దుస్సాలవులతో ఘనంగా సత్కరించారు. మండల విద్యాశాఖ అధికారి బొమ్మిడి మాధవరావు మాట్లాడుతూ చేసిన సేవలు వ ృత్తికి గుర్తింపునిస్తాయని ఆ గుర్తింపు పొందిన వారిలో మన విశ్వనాథం మాస్టారు ఒకరిని కొనియాడారు.  చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు,ఎంపీటీసీ ప్రతినిధిబుక్కా లక్ష్మణరావు దుస్సాలవులతో సత్కరించారు. నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ 2 ) దాలి నాయుడు , ఎక్స్ ఎంపీడీవో కే అప్పలనాయుడు, సత్యవరం మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నడిమింటి అప్పలనాయుడు ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఎంబిఆర్ఎస్ ప్రసాదరావు, గ్రామస్తులు, విద్యార్థులు, గార జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు అప్పల సూర్యనారాయణ, జల్లు రమణమూర్తి,బమ్మిడి శ్రీనివాసరావు ఘనముగా సత్కరించారు.

## 2025లో చంద్రబాబు మార్క్ పాలన

**- తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



**మునగపాక, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ని గత అయిదేళ్ళ అస్తవ్యస్థత పాలన నుంచి బయటకు తీసి అభివృద్ధిసంక్షేమ సమతుల్యతతో ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికే చెందుతుంది అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు.2025లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష ఆదరణ పొందాయి. తల్లికి వందనం పథకం,. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, ఎక్కడైనా పింఛన్ పొందే వెసులుబాటు కల్పించారు.రైతుల సంక్షేమానికి అన్నదాత సుఖీభవ పథకం, దీపం2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా,నేతన్నలకు,ఉచిత విద్యుత్,204 అన్నా క్యాంటిన్ల,. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించారు,పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనాలు పెంచారు. జూనియర్ లాయర్లకు గౌరవ వేతనం అందించడంతో పాటు మహిళలకు లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేపట్టగా, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి చేసి స్టైఫండ్ పెంపు చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేసి, బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు అందించారు. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద డోర్ టు డోర్ చెత్త సేకరణ చేపట్టారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి రూ.3,000 కోట్లు వెచ్చించారు.పరిశ్రమల అభివృద్ధికి 23 కొత్త పాలసీలు తీసుకువచ్చి, రాయితీలకు ఎస్క్రో ఖాతాల విధానాన్ని దేశంలో తొలిసారిగా అమలు చేశారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు రాబట్టారు. ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా భారీ పెట్టుబడులు ఆకర్షించారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం అమలు చేశారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతూ గూగుల్‌రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్ శంకుస్థాపన చేశారు. క్వాంటం వ్యాలీకి తొలి అడుగు పడగా అమరావతి పనులు వేగవంతమయ్యాయి.తిరుమలతో పాటు ప్రధాన దేవాలయాల్లో సేవల్లో సంస్కరణలు తీసుకువచ్చి 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానం అమలు చేశారు. విశాఖలో యోగాంధ్ర, కర్నూలులో సూపర్ జీఎస్టీ సభలను విజయవంతంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మించారు. ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా వేల గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అడవితల్లి బాట పథకం ద్వారా గిరిజన తండాలకు రోడ్లు నిర్మించి, శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ అందించారు.అమరజీవి జలధార పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్లు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు.రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ చేసి రైతులకు 24 గంటల్లోనే నగదు జమ చేశారు. పంటలకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా వెయ్యి కోట్లకు పైగా సాయం అందించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించింది. రెవెన్యూ సంస్కరణలు, ఉచిత స్థలాల పంపిణీ, డిజిటల్ హెల్త్ కేర్, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు అమలయ్యాయి. పెట్టుబడులు రాబట్టారు. చివరిగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ"ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. 2025లో కనిపించిన ఈ అభివృద్ధి ఫలితాలే చంద్రబాబు , పవన్ కళ్యాణ్ మార్క్ పాలనకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రంగా మార్చే దిశగా ఇది బలమైన పునాది" అని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో దేవరాపల్లి యువకుడి మృతి



**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా వేపాడ మండలం కుమ్మపల్లి జంక్షన్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవరాపల్లి మండలం కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన దేముడు నాయుడు(26) మృతి చెందాడు. కొత్తవలస నుంచి బైక్ పై వస్తుండగా దేవరాపల్లి నుంచి వెళ్తున్న 12డి బస్సును తప్పించబోయే ప్రయత్నంలో అదుపుతప్పి పడిపోయారు. తీవ్రమైన గాయాలతో దేముడు నాయుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. బండి నడుపుతున్న మహేశ్ గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొప్పుల వెలమలను బీసీ

**- ఏ జాబితాలోకి మార్చాలి - రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ డిమాండ్**



**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కొప్పుల వెలమ సామాజిక వర్గాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని ప్రభుత్వానికి విన్నవించినట్లు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ తెలిపారు. బుధవారం ఆయన దేవరాపల్లి మండలం గరిసింగిలో విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 లక్షల జనాభా కలిగిన కొప్పుల వెలమలు 55 నియోజకవర్గాల్లో రాజకీయ గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. వెనుకబడిన ఈ వర్గాల ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు కేటగిరీ మార్పు ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, ఏడాదికి సుమారు రూ. 48 వేల కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తున్నారని కొనియాడారు. కార్పొరేషన్ల ద్వారా నిధులు కేటాయించి, అర్హులైన బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, నిరుద్యోగులకు రుణాలు, వృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లా కేంద్రంలో తమ సామాజిక వర్గం కోసం కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే అద్భుతమైన అభివృద్ధిని సాధించిందన్నారు. సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ, రాష్ట్రంలోని లక్షలాది మంది వృద్ధులు, వితంతువులకు పెంచిన పింఛన్లను నేరుగా వారి ఇంటికే అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక భారాన్ని ప్రభుత్వం తగ్గించిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి రూ. 15,000 అందజేస్తూ విద్యా రంగానికి భరోసా ఇస్తోందని కొనియాడారు. నిరుద్యోగ యువత చిరకాల కోరికైన మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసి, వేలాది ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దీనికి తోడు కానిస్టేబుల్ పోస్టుల భర్తీని పూర్తిచేసి, పోలీసు శాఖను బలోపేతం చేసారని తెలిపారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా - ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుక




**దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 48వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్ బోర్డు జిల్లా అధికారి(డిఐఈవో) వినోద్ బాబు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రాధ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జిల్లా అధికారి మాట్లాడుతూ.. రానున్న పరీక్షల్లో మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని, పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదండ'రామ గిరి' ప్రదక్షిణలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేసిన బోజ శ్రీను కాకి నూకరాజు



**అచ్యుతాపురం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మునగపాక మండలం రామగిరి కోదం దరామ గిరిప్రదక్షిణ భక్తులు తొలిపా వంచ వద్ద కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. యువ తీయువకులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనే తేడా లేకుండా గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. రథం ముందు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలు గకుండా వీధిలైట్లు స్వచ్ఛంద సేవా సంస్థలు మంచినీటి సదుపాయాన్ని ఎక్కడికక్కడ ఏర్పాటుచేశారు. రామగిరి ఎం జగన్నాథపురం, నరేంద్రపురం, చెర్లోపాలెం గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ గిరి ప్రదక్షణలో రామ గిరి, జగన్నాధపురం చూచుకొండ, పల్లపు ఆనందపురం, మల్లవరం, ఉప్పవరం, నరేం ద్రపురం చెర్లోపాలెం మడక పాలెం వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. గిరి ప్రదక్షణ అనంతరం రామగిరి కొండపై వెలసి ఉన్న కోదండరామలోరిని దర్శించుకున్నారు.

## పిఆర్టియు ఏపీ క్యాలెండర్ ఆవిష్కరణ



**డుంబ్రిగూడ, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ చిన్నబాబు, పోలన్న ఆధ్వర్యంలో చెల్లించాలని ఉపాధ్యాయులంతా కలిసి పిఆర్టియు నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో పిఆర్టియు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేస్తారు. 2026 సంవత్సరంలోనైనా ఉపాధ్యాయుల పని భారం తగ్గించాలని కోరారు. ఉపాధ్యాయుల బకాయిలు డిఎ, ఐఆర్ఎ తక్షణమే చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, పి ఆర్ టి వి నాయకులు సిహెచ్ మధు, ఎం శ్రీనివాసరావు, శెట్టి రాజు, నాగేశ్వరరావు, అర్జున్, లక్ష్మయ్య, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి లేని అభివృద్ధి పాలన...

### – కూటమి సర్కార్ సహకరించండి – ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు



**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలోని కోవెల వీధి పెన్షన్ లబ్ధిదారులకు ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు బుధవారం ఉదయం పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి సారధ్యంలోని ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమము అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంతో ముందుకు సాగిస్తున్నారని, ప్రజలందరి మద్దతు సంపూర్ణంగా కూటమి సర్కార్కు అందుతున్నాయని, భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందించేందుకు ప్రభుత్వానికి, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికు ప్రజలందరూ సహకారము అందివ్వాలి అన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా గడప వద్దకే ప్రతినెల 1వ తేదీన సంక్షేమ పెన్షన్లు అన్నీ కూడా అందిస్తున్నారని, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒక్కరోజు ముందుగానే పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని పింఛను అందరికీ అందజేశామని కృష్ణ బాబు అన్నారు. అవినీతి లేని అభివృద్ధి పాలనకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండలంలో సిరిపురం పరామర్శలు



**కొత్తూరు, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లో మదనాపురం, కొత్తూరు గ్రామాల్లోఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు బుధవారం పరామర్శించారు. దేశం నాయకులు చోడవరపు జోగినాయుడు మాతృమూర్తి చోడవరపు చిట్టెమ్మ ఇటీవల మృతి చెందడం తో ఆమె కుటుంబీకుల్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మదనాపురం గ్రామం లో కొంచాడ భాస్కరరావు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్ని పరామర్శించి సానుభూతీ తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కర రావు జిల్లా కార్యదర్శి కావల దమయంతి,వలు రౌతు ప్రసాద రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చోడవరపు నరసింహ మూర్తి , చోడవరపు జోగినాయుడు , ఉపేంద్ర తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సరానికి ముందస్తు పెన్షన్ పంపిణీ



**మెలియాపుట్టి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ముందస్తుగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు ముందుగానే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నమని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ(కార్యనిర్వహణ కార్యదర్శి) అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ... ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఆయనతోపాటు కార్యదర్శి కిషోర్, ఈ .మోహన్ కృష్ణ, ముకుందరావు,దుక్క శంకర రెడ్డి, గాలి రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్ సేఫ్టీపై పోలీసుల విస్తృత అవగాహన






**విశాఖ క్రైం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకల సందడరేగా రహదారి ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా విశాఖ నగర పోలీసులు విస్త ృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. “డోంట్ డ్రంకింగ్ అండ్ డ్రైవ్ – విఆర్ హెల్మెట్” అనే నినాదంతో రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులతో పాటు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాల్గొని వాహనదారులకు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం ఎంత కీలకమో ప్రజలకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎడిసిపి ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్, సీఐ అనిల్ నాయుడు, డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాస్, ఎంవీ ఇన్‌స్పెక్టర్ ముప్పిరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. రహదారి భద్రతపై ప్రజల్లో బాధ్యతాభావం పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. అలాగే, జనవరి నెలను రోడ్ సేఫ్టీ మంత్గా నిర్వహించనున్నట్లు తెలిపారు. 2026లో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రచారాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే గొట్టిపల్లి గ్రామంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యశాల వైద్యులు శీను బాబు ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మధ్యాహ్నం గ్రామంలో సామాజిక ఆర్థిక సర్వే, పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ రవి గ్రామ పెద్దలు అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, ఎన్ ఎస్ ఎస్, పి ఓ లు ఢిల్లేశ్వర్రావు నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉండూరు దేముడు



**విమాడుగుల, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో పొంగలిపాక గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో వృద్ధులు కు జతంతువుల వితంతువుల కు వికలాంగులు కు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు పాల్గొన్నారు ఆయన ఇంటింటికి వెళ్లి పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ పెన్షన్ అధికారులతో కలిసి పెన్షన్ పంచే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయన సత్యనారాయణ టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సత్తిబాబు కర్ణం పోతురాజు నీటి సంఘం అధ్యక్షులు బంటు మల్లు నాయుడు స్కూల్ కమిటీ చైర్మన్ దంట్ల రవి పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ ఏఎన్ఎం మంగతల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేష్ జనసేన కార్యకర్తలు పచ్చి కోరనాగు టిడిపి జనసేన కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికే కూటమి సర్కార్ పెద్దపీట

### – తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి



**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వీరన్ననాయుడు కాలనీ, శివనగర్ కాలనీలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి పాల్గొన్నారు. కూటమి సర్కార్ 18 నెలల పాలన సూపర్ సిక్స్ కే పరిమితం కాకుండా సూపర్ 60 అమలు చేసిందని, ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధిని వేగవంతంగా ముందుకు సాగిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వము ప్రజలందరి మన్ననలను పొందుతూ ముందుకు సాగుతుండడం అభినందించదగ్గ విషయమని గణపతి రావు అన్నారు. విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలను అభివృద్ధి పరుస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి సర్కార్ కు ఎన్డీఏ సర్కార్ అధిక ప్రాధాన్తిస్తూ ముందుకు నడిపించడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సాహాలతో ఉన్నారని, నూతన సంవత్సరం పురస్కరించుకొని ఒక్కరోజు ముందుగా పెన్షన్ అందజేయడంతో పెన్షన్ దారుల ముఖాల్లో నూతన సంవత్సర సంబరాలు కనిపిస్తున్నాయని గణపతి రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు, పెన్సుదారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఇంటి వద్దకే పింఛన్

**– 26వ వార్డులో కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పింఛన్ల పంపిణీ**



నర్సీపట్నం డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో బుధవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. స్థానిక కౌన్సిలర్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి తెల్లవారుజామున 6 గంటల నుంచే వార్డులో విస్తృతంగా పర్యటించారు.ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్ళిన ఆమె.. వృద్ధులు, వికలాంగులకు పింఛన్ నగదును అందజేస్తూ, వారిని ఆప్యాయంగా పలకరించారు. లబ్ధిదారుల యోగక్షేమాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో నర్సీపట్నం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న బోర్డు డైరెక్టర్లు



దేవరాపల్లి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్: కాణిపాకం వరసిద్ధి వినాయకుని ఆలయంలో మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయని బోర్డు డైరెక్టర్ రైవాడ మాజీ సర్పంచ్ చల్లా కృష్ణవేణి నానాజీ తెలిపారు. ఈ మూడు రోజులు పాటు వచ్చిందు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన రుచికరమైన మంచి భోజనం సదుపాయం కల్పించామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం చైర్మన్ ఆధ్వర్యంలో బోర్డు డైరెక్టర్లు పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో కిషోర్ కుమార్, బోర్డు డైరెక్టర్ చల్లా కృష్ణవేణి నానాజీ తో భక్తులు పాల్గొన్నారు.

## అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



టెక్కలి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్: ప్రతి నెల ఒకటో తారీకు ముందే అవ్వాతాతల కళ్ళల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి ఏఎంసి డైరెక్టర్ జర్జన రాంజీ అన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా సందర్భంగా మండలంలోని స్థానిక తొలుసూరిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న పింఛన్దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు వీధులను సందర్శిస్తూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా మరుగుదొడ్లులు, వితంతు పెన్షన్లు, డ్రైనేజ్ సమస్య తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకు వచ్చారని, త్వరలోనే వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవ్వరికి ఎలాంటి కష్టం వచ్చినా తమ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్, పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లారస్ బస్సు ఢీకొని యువకుడు మృతి

**– ఆందోళన చేస్తున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు**



అచ్యుతాపురం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్: మండలంలో కొండకర్ల అచ్చుతాపురం మధ్యలో అతి వేగంగా నిర్లక్ష్యంగా బస్సు నడుపుతూ మునగపాక మండలం మునప గ్రామానికి చెందిన మల్లు రామప్పరావును ఫస్ట్ ఢీకొని తలపై నుంచి ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది రోడ్డుపై బేటాయించిన మునగపాక గ్రామస్తులు కుటుంబ సభ్యులు రోడ్డుపై బఠాయించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు మిత్రునికి తల్లి తండ్రి ఒక సోదరుడు ఉన్నారు మృతుడు సోలార్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు కుటుంబ సభ్యులు మొత్తం కుటుంబ సభ్యులు అంతా ఆధారపడి బ్రతుకుచున్నారు మృతునికి ఈ మధ్యన పెళ్లి సంబంధం కుదిరింది అని తల్లిదండ్రులు తెలిపారు కంపెనీ బస్సులు అతివేగంగా వెళ్లడం వల్లే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోయారు ఇకనుంచి అయినా సంబంధించిన అధికారులు కంపెనీ బస్సులు యజమానిపై చర్యలు తీసుకొని డ్రైవర్లకు తగిన శిక్షణ ఇవ్వాలని కోరుకుంటున్నారు ఇకనైనా ఇటువంటి ప్రమాదాలు జరగకుండా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుకుంటున్నారు

## సిఐటియు బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఎస్ ఈ జడ్ లో బైక్ ర్యాలీ




అచ్యుతాపురం, డీసెంబర్ 31, మేజర్‌న్యూస్: 8వ అఖిలభారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని ఎస్ ఈ జెడ్ లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మాట్లాడుతూ.కార్మిక సమస్యల పరిష్కారానికై జరిగే అఖిలభారత మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభ కు వేలాదిగా తరలిరావాలని ఈరోజు ఎస్ ఈ జడ్ లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని డిసెంబర్ 31వ తేదీ నుండి 4 జనవరి 2026 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే 18వ సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, కార్మికులు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ర్యాలీ, మున్సిపల్ స్టేడియం కొత్త రోడ్డు వద్ద జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్ తాతారావు ,రామారావు నర్సింగరావు, సత్తిబాబు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



అచ్యుతాపురం, డిసెంబరు 31, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్, రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ బుధవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్దిదారుల ఇంటిటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు కూటమి నేతలు అందజేశారు. ఖాజీపాలెంలో టిడిపి మండల అధ్యక్షుడు పీలా తులసీరామ్ చేతుల మీదగా పెన్షన్లు పంపిణీ చేశారు. దుప్పితూరులో పిఎసిఎస్ చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ, ప్రగడ రాజు జూనియర్ నాగేశ్వరరావు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎస్సి జెట్లో ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, ఉప్పవరంలో ఉప సర్పంచ్ కూనిసెట్టి సత్తిబాబు పెన్షన్ల పంపిణీ చేశారు. తిమ్మరాజుపేటలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి శివబాబు నాయుడు, అధ్యక్షులు శరగడం జగ్గాప్పారావు, యల్లపు గోవింద, సరగడం నాగార్జున కూటమి నాయకులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎం జగన్నాథపురంలో కరెడ్ల సూర్య ప్రకాష్, కూటమి నేతలు పెన్షన్ పంపిణీ చేశారు. కొండకర్లలో కూటమి నాయకులు, బద్దపు సుధాకర్ పెన్షన్లు పంపిణీ చేశారు.

## జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**– అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**




అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల దర్యాప్తు పూర్తిచేసి నిర్దేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్దేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్ లో ఉండ కూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని నర్సీపట్నం, అనకాపల్లి, నక్కపల్లి ఆర్డీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.,వై. సత్యన్నారాయణ రావు, అనకపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, నర్సీపట్నం,నక్కపల్లి ఆర్డీఓ వి వి రమణ, జిల్లా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు బి.రామానందం, మంగవేణి, జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ స్పెషల్ పబ్లిక్ ప్రాసక్యూటర్ బి. మీనా, నర్సీపట్నం, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ లు, డి వి ఎం సి మరియు ఎన్ జి ఓ కమిటీ సభ్యులు టి జయశ్రీ, ఎం. రాజు, బి అప్పారావు, పి రవి కుమార్తదితరులు పాల్గొన్నారు .

## ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**టెక్కలి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి 2026 నూతన క్యాలెండర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ వివి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, మానవ వనరుల అభివృద్ధిలో విద్య కీలకపాత్ర పోషిస్తుందని, నేటి విద్యార్థులే రేపటి బావి భారతి పౌరులనే ఇష్టపడే చదివితే ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తారని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తలసముద్రం సూర్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల పైచిలుక ఉద్యోగాలను క్యాలెండర్ పద్ధతి ద్వారా భర్తీ చేయాలని, విద్యకు కేంద్ర బడ్జెట్లో పది శాతం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, శ్రీధర్ ,దళిత చైతన్య వేదిక నాయకులు బసవ గోవిందరావు, కానీ జగ్గారావు, బసవ లికిత్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తానం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు కన్నూరు



**పరవాడ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** తానాం గ్రామం లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఇంటి ఇంటి కి వెళ్లి పింఛను దారులకు పెన్షన్ సొమ్మును అందజేశారు.ఈ కార్యక్రమం లో పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ,మాజీ ఎంపిపి పైల జగన్నాధరావు,యూనిట్ కన్వీనర్ వర్రీ వసంతరావు,బూత్ కన్వీనర్ గోరుపూటి సింహాచలం నాయుడు,మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రొంగల అప్పారావు,నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు కుంద్రపు రమేష్,నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పైల ఈశ్వరరావు,తానం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు గోరుపూటి ముత్యాలనాయుడు,గ్రామ కమిటీ కార్యదర్శి పైల దేముడు నాయుడు,జనసేన నాయకులు పైల శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## ముత్యాల రాజేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ వైసీపీ సర్పంచ్

**- నానాజీ ఆధ్వర్యంలో కలయిక**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** నిత్యం ప్రజా సేవ కోసం పరితపిస్తూ ప్రజలు బాగోగుల కోసం ఆలోచించే ఏకైక కుటుంబం ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) దేనని బంగారం మెట్ట గ్రామ మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక నర్సింగరావుపేట ప్రధాన కార్యాలయం నందు ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు ముత్యాల రాజేష్ బాబును నానాజీ సారథ్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా కుశల ప్రశ్నలు వేసుకొని, ప్రజాసేవ కోసం ముత్యాల కుటుంబం చేస్తున్న పనుల కోసం ముచ్చటించారు. ప్రజల కోసం ఆలోచించే మీ నాన్నగారి లాంటి మంచి మనిషి త్వరలోనే రాజకీయాల్లోకి రావాలని వారు రాజేష్ బాబును కోరారు. ఆయన రాజకీయాల్లోకి వస్తే ఆయన వెంట నడిచేందుకు మా చోడవరం నియోజక వర్గంలోను, మా గ్రామంలోను చాలామంది సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం రాజేష్ బాబును అనంతరం, రాజేష్ బాబుకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష వ్యవసాయ సాగులోనే అధికంగా నేర్చుకున్నాము

**- వ్యవసాయ కళాశాల విద్యార్థులు**



**రావికమతం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** కాలేజీ లో చదువుకున్న దానికన్నా వ్యవసాయ సాగు ప్రత్యక్షంగా చూసి ఎక్కువగా నేర్చుకున్నామని కింజరపు ఎర్రంనాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. గ్రామీణ వ్యవసాయ పని అనుభవం కార్యక్రమంలో భాగంగా మండలంలో మేడివాడ గ్రామంలో సాగులో ఉన్న వివిధ రకాల పంటలను మంగళ బుధవారాల్లో వ్యవసాయ కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న సాంప్రదాయ పద్ధతులను ప్రత్యక్షంగా చూశారు. ప్రస్తుతం వ్యవసాయం సాగులో విత్తన శుద్ధి చేయడం వలన అధిక దిగుబడులు సాధ్యమని తెలిపారు. ఆధునిక పనిముట్లు వ్యవసాయ సాంకేతిక యంత్రాలు పై రైతులకు అవగాహన కల్పించారు. మార్కెటింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించిందని వీటిపై రైతులు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# పింఛన్ల పంపిణీ



**శ్రీకాకుళం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను శ్రీకాకుళం నగరం ఆదివారం పేటలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లు అర్హులకు పింఛన్లను అందజేశారు వృద్ధులకు, ఇటువంటి ఆధారం లేని వారికి, పింఛన్లు ఎంతో ఉపయోగకరమని, వారి కనీస అవసరాలకు, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు కొనుక్కునేందుకు ఎంతో ఉపయోగపడతాయని పింఛన్ల ద్వారా మాకు పిల్లలు గౌరవిస్తున్నారని, కనీస అవసరాలు తీరుతున్నాయని పలువురు పింఛన్దారులు పేర్కొన్నారు..పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో .మున్సిపల్ కమిషనర్, డి ఆర్ డి ఓ పి డి, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు సభలను జయప్రదం చేయండి..




**నరసన్నపేట, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగ రాపు సింహాచలం, పిలుపునిచ్చారు బుధవారం నరసన్నపేట మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగ రాపు సింహాచలం మాట్లాడుతూ జనవరి 4 వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ,అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రదర్శన అనంతరం ఆర్కే బీచ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, కార్పొరేట్లకు మేలు చేసేందుకు, కార్మిక వర్గ హక్కులను హరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సీఐటీయూ అగ్రభాగాన నిలిచిందని ఆయన తెలిపారు, కార్మిక వర్గం దశాబ్దాలుగా అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాస్తున్నాయని విమర్శించారు ,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి నిర్వీర్యం చేసేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గం అన్నారు , నాలుగవ తేదీన జరుగు ప్రదర్శన బహిరంగ సభకు కార్మికులు, కష్టజీవులు, రైతులు వ్యవసాయ కార్మికులు మేధావులు విద్యార్థి, యువజనలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాల నరసింహులు, తలసముద్రం మోహన్ రావు, దేవాది ఉమా, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కోన రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ దేవల రాజశేఖర్, ఆర్ ఫకీర్, పాగోటి అప్పన్న, డి ఎర్రయ్య పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపని చేసిన ఎమ్మెల్యే సుందరుపు విజయకుమార్



**అచుతాపురం, డీసంబర్ 31, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్... ముందుగా ఎలమంచిలి నియోజవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సరం శు భాకాంక్షలు...రాంబి ల్లి మండలం అచ్చుతాపురం మండలంలో చోడపల్లి నారాయణపురం గ్రామాల్లోపెన్షన్ దారులకు కొత్త సంవత్సరం ముందే డిసెంబర్ 31న విస్తృతంగా పింఛన్ల పంపిణీ- ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించిన ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఒడిసెలు సన్యాసి నాయుడు గండిపాలెం పుర్రె శ్రీనివాసరావు రవి నూకరాజు గ్రామ ప్రజలు అధికారులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# ఏ యూ పై పట్టు సాధించిన వి సి ప్రొఫెసర్ జి పి రాజశేఖర్

## – పలు అభివృద్ధి కార్యక్రమాలు

**విశాఖఎడ్యుకేషన్, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం 2025 సంవత్సరంలో ఎన్నో నూతన మైలురాళ్లను చేరుకుంది .12 నెలల కాలంలో సాధించిన నిర్వహించిన పలు కార్యక్రమాలలో భాగంగా ఫిబ్రవరి నెలలో 18వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య జి.పి రాజశేఖర్ నియమితులయ్యారు. ఐఐటి ఖరగ్ పూర్ గణితశాస్త్ర ఆచార్యులైన, విశాఖవాసి ఆచార్య రాజశేఖర్ ను నూతన ఉపకులపతిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం చరిత్రలో మరొక నూతన అధ్యాయం ప్రారంభమైంది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీచ్ రోడ్లను ఏయూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకల్లో శతాబ్ది లోగోను శతాబ్ది సంవత్సరంలో విశ్వవిద్యాలయ విజన్ డాక్యుమెంటెలను ఏ.యూ విసి విడుదల చేశారు. ఈ కార్యక్రమం కు ఏ యూ ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్, హెడ్ ప్రొఫెసర్ ఏ పల్లవి ఈ కార్యక్రమం క ృషి కి వి సి ప్రొఫెసర్ రాజశేఖర్ అభినందనలు తెలిపారు. మార్చి 15వ తేదీన నూతన ఆవిష్కరణలు దేశ అభివ ృద్ధికి ఎంతో కీలకమని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు) అధిపతి ఆచార్య బి.ఎస్ దయాసాగర్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వి సి ఆచార్య జి.పి రాజశేఖర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు- ఏప్రిల్ 26 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల ప్రారంభ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీచ్ రోడ్ లోని ఏ.యూ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. మధు మూర్తి పాల్గొన్నారు. జులై 11 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో విశ్వవిద్యాలయ విద్యార్థులను అనుసంధానం చేసే శతాబ్ది వాణి కార్యక్రమాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. అకడమిక్ సెనేట్ మందిరంలో ఈ కార్యక్రమాలను ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ప్రారంభిం చారు. అనంతరం తొలి ప్రసంగాన్ని జియో ఫిజిక్స్ విభాగంలో పరిశోధకులకు అందించారు. జులై 26 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం, సిఐఐ ఇండియన్ విమెన్ నెట్వర్క్ సంయుక్తంగా విమెన్ ఎట్ వర్క్ ప్లేస్ పాలిసీస్, ప్రాసెసెస్ ఫర్ ఇంక్లూషన్ అంశంపై నిర్వహించిన సదస్సును ఆచార్య జి.పి.రాజశేఖర్ ప్రారంభించి ప్రసంగించారు .ఆగష్టు 7 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా లో జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ఎండోమెంట్ లెక్చర్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు భోపాల్లోని నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ మాజీ డైరెక్టర్ జస్టిస్ గోడ రఘురామ్ "చట్టం, సామాజిక క్రమం %ఈ% రాజ్యాంగ ద ృక్పథాలు" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. కాన్షియస్నెస్ తో జీవనం సాగించడం, దీన్ని కాపాడుకోవడానికి చట్టం అవసరమని అన్నారు. రాజ్యాంగం ప్రజలందరినీ ఐక్యం చేస్తుందని రాజ్యాంగ రచించిన విధానాన్ని ప్రత్యేకతలను వివరించారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆగష్టు 12 వ తేదీన సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాలను సాకారం చేసే దిశగా యువత క ృషి చేయాలని యునైటెడ్ నేషన్స్ ఇనార్మేషన్ సెంటర్ ఫర్ ఇండియా%-భూటాన్ డైరెక్టర్ డ్రైన్ ఫారంట్ అన్నారు. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏ.యూ ఎకనామిక్స్ విభాగంలో నిర్వహించిన ఇంటర్ ఫెయిల్ డైలాగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏయు ఎకనామిక్స్ విభాగం, ఆగ్రో ఎకనామిక్స్ రీసెర్చ్ సెంటర్, ఎస్ వుయ్ కెన్ సంస్థ, కింగ్స్ కాలేజ్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ శాఖ, వుయ్ ద పీపుల్ ఇండియా ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు .ఆగష్టు 28 వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ ఇన్సైట్స్ ఫర్ అకడమిషన్స్ కాన్సెప్ట్స్, అప్లికేషన్స్ అండ్ టూల్స్ అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఈరోజు ప్రారంభమైంది. ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం సమావేశం మందిరంలో కార్యక్రమాన్ని టిసిఎస్ సంస్థ క్వాంటం కంప్యూటింగ్ సెల్ అధిపతి సి.వి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న శాస్త్రాలకు చెందిన నిపుణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.మధు మూర్తి వర్చువల్ విధానంలో ఎఫ్.డి.పి ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు.సెప్టెంబర్ 4 వ తేదీన ఆవిష్కరణల దిశగా పనిచేయాలని భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐటి హైదరాబాద్ పూర్వ సంచాలకులు జి.నరహరి శాస్త్రి అన్నారు. ఏయూ కెమిస్ట్రీ విభాగంలో ప్రొఫెసర్ జి.నాగేశ్వర రావు ఎండోమెంట్ లెక్చర్లో భాగంగా క్వాంటిఫైయింగ్ మాలిక్యులర్ ఇంటరాక్షన్స్ - దెయిర్ ఇంపాక్ట్ ఇన్ కెమిస్ట్రీ అండ్ బయాలజీ అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో రసాయన శాస్త్రం, బయాలజీ, ఏఐ టెక్నాలజీలను మిళితం చేస్తూ జరుగుతున్న పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, మాజీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, విభాగాధిపతి ఆచార్య శ్యామల తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 5 వ తేదీనఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతరత్న, భారత పూర్వ రాష్ట్రపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ కి ఘన నివాళులు అర్పిస్తూ అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఏ.ఎస్.టి.సి-హైదరాబాద్) తో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఫ్రాంటియర్స్ ఫర్ స్వరా?ంధ్ర అండ్ వికసిత్ భారత్-2047 అనే అంశంపై ఈ కాంక్లేవ్ కార్యక్రమం బీచ్ రోడ్ లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ (కలకత్తా) సంచాలకులు ఆచార్య సంఘమిత్ర బందోపాధ్యాయ హాజరయ్యారు. . ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు.- సెప్టెంబర్ 8 వ తేదీన వికసిత్ భారత్ సాకారం కావడంలో విద్య కీలకంగా నిలుస్తుందని ఐఐఐటి అగర్తల పూర్వసంచాలకులు ఆచార్య పి.ఎస్ అవధాని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బీచ్ రోడ్ లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ప్రమోటింగ్ లిటరసీ ఇన్ ద డిజిటల్ ఎరా అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం- 2025 ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఏఐ సాంకేతికతతో అనేక సమస్యలకు పరిష్కారాలను పొందడం సాధ్యపడుతుందని అన్నారు. అదే సమయంలో మానవునిలో స ృజనాత్మక శక్తి లోపిస్తోందని చెప్పారు. అక్షరాస్యత సాంస్క ృతిక విలువలను వృద్ధి చేస్తుందని చెప్పారు.



# ప్రయాణీకుల సేవలు, మౌలిక సదుపాయాలు, భద్రత పై రైట్ మార్క్

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** ప్రయాణీకుల సేవలు, మౌలిక సదుపాయాలు, భద్రత మరియు ప్రజా రవాణాలో వాల్టెయిర్ డివిజన్ ల్యాండ్మార్క్ విజయాలు చేకూరాయి. డివిజన్ 5వ అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే డివిజన్ను సాధించింది. భారతీయ రైల్వేలో 5వ అత్యధిక లోడింగ్ డివిజన్ ఐ ఆర్ లో అనేక వినూత్న ప్రయాణీకుల సౌకర్యాల రికార్డు జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా పలు రైళ్ల సమయాలు సవరించబడతాయి. 2025 సంవత్సరాల పనితీరుపై డి ఆర్ ఏం లలిత్ బోహ్రా సమీక్ష 2025లో తూర్పు తీర రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ పరివర్తనాత్మక వ ృద్ధి మరియు సేవా మెరుగుదల సంవత్సరాన్ని నమోదు చేసింది, ప్రయాణీకుల సౌలభ్యం, మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, భద్రత, సరుకు రవాణా పనితీరు, స్థిరత్వం మరియు సామాజిక కార్యక్రమాలలో గణనీయమైన పురోగతిని నమోదు చేసింది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న విధానం మరియు పౌర-కేంద్రీక ృత దృష్టితో, డివిజన్ దాని అధికార పరిధిలో కనెక్టివిటీని విస్తరించడం మరియు సౌకర్యాలను అప్గ్రేడ్ చేయడంతో పాటు కార్యాచరణ సామర్థ్యాన్ని బలోపేతం చేసింది. నిర్వాహకులు మాత్రమే సందేశాలను ప్రయాణీకుల సౌకర్యం మరియు సేవా మెరుగుదల, సౌకర్యం సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, విశాఖపట్నం-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్ప్రెస్ను జనవరి 11, 2025 నుండి శాశ్వతంగా 16 నుండి 20 కోచ్లకు పెంచారు. మహా కుంభమేళా మరియు రథయాత్ర-2025 సేవలతో సహా కాలానుగుణ ప్రయాణ డిమాండ్ను తీర్చడానికి జనసాధారణ్ స్పెషల్స్ మరియు ఫెస్టివల్ స్పెషల్ రైళ్లను నడిపారు. సుందరమైన అరకు మార్గంలో అదనపు ఎల్ హేచ్ బి విస్టాడోమ్ మరియు 3 ఏ సి ఎకానమీ కోచ్లను ప్రవేశపెట్టగా, మెరుగైన భద్రత కోసం 23 రైళ్లను ఎల్ ఏచ్ రేక్లుగా మార్చారు. మొత్తం 506 ప్రత్యేక రైళ్లు నడపబడ్డాయి మరియు 1803 రైళ్లు రద్దీ సమయాల్లో నడిచాయి. రిజర్వేషన్ లేని ప్రయాణీకులకు మద్దతుగా జనరల్ కోచ్లను జోడించారు మరియు ఆన్బోర్డ్ సేవలను మెరుగుపరచడానికి ఓ బి ఎచ్ ఎస్ సిబ్బందికి కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. ఉధ్నా-బ్రహ్మపూర్-ఉధ్నా అమ ృత్ భారత్ ఎక్స్ప్రెస్ ఫ్రీక్వెన్సీని నవంబర్ 19, 2025 నుండి మూడు వారాలకు ఒకసారి నడిపేందుకు పెంచారు.



అవగాహన, చేరిక మరియు ప్రయాణీకుల సంరక్షణ అవగాహన, చేరిక మరియు ప్రయాణీకుల సంరక్షణ యూ టీ ఎస్ మొబైల్ యాప్ వినియోగం మరియు క్యూ ఆర్ ఆధారిత చెల్లింపులను ప్రోత్సహించడానికి డిజిటల్ టికెటింగ్ అవగాహన ప్రచారాలు నిర్వహించబడ్డాయి. దివ్యాంగజన సంరక్షణ మరియు నార-పరిశు భ్రత చొరవలపై సున్నితత్వ కార్యక్రమాలు స్టేషన్లలో నిర్వహించబడ్డాయి. డివిజన్ అంతటా నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో 2,800 మందికి పైగా పాల్గొన్నారు.

### ఇన్ఫ్రాస్ట్రక్చర్ గ్రోత్ మరియు కొత్త ప్రాజెక్ట్లు ప్రధాన రైలు

మౌలిక సదుపాయాల పనులు వేగంగా సాగాయి, వాటిలో కీలకమైన విభాగాలను రెట్టింపు చేయడం మరియు మార్చి 2025 నాటికి 360 కి.మీ.కు పైగా డబుల్ లైన్ను ప్రారంభించడం వంటివి ఉన్నాయి. నాల్గవ లైన్లు, రైలు ఫ్లైఓవర్లు, స్టేషన్ అప్గ్రేడ్లు, ఎఫ్ ఓ బి లు, ప్లాట్ఫారమ్ పనులు మరియు ప్రయాణీకుల-సౌకర్య ప్రాజెక్టులతో సహా 1,200 కోట్లకు పైగా విలువైన శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు జరిగాయి.

### కార్యాచరణ పనితీరు మైలురాళ్ళు

వాల్టెయిర్ డివిజన్ చారిత్రాత్మక సరుకు రవాణా రికార్డులను సాధించింది, వాటిలో: కేవలం 230 రోజుల్లో 50 ఏం టీ - ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైనది.

# సింహాచలం పులిహోర ప్రసాదంలో నత్త!

**● దాన్ని ప్రశ్నించిన వారిపైనే కేసులా? ● రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలవుతోంది?**

**- కెకె రాజు సూటి ప్రశ్న**

**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పని.వ్యవహారం హేయం, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి పులిహోర ప్రసాదంలో నత్త రావడంపై ప్రశ్నించిన భక్తులపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడం అత్యంత దారుణమన్నారు. ప్రసాదం అపవిత్ర ఘటనపై ప్రశ్నించడమే తప్పు అయినట్లు భక్తులను తప్పుడు కేసులతో భయపెట్టడం దుర్మార్గం. పైగా ఫిర్యాదు చేసినవారిపైనే కేసు నమోదు చేయడమనేది, బహుషా మన రాష్ట్రంలో తప్ప, ఎక్కడా జరగడం లేదని ధ్వజమెత్తారు. ఎందుకంటే ఇక్కడ భారత రాజ్యాంగం కాకుండా, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలతో రాష్ట్రంలో ఇప్పటికే అన్ని ప్రధాన వ్యవస్థలు నిర్వీర్యం కాగా, ఆలయాల నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారింది. ఆలయాలను రాజకీయాలకు వేదిక చేయడంతో ఈ దుస్థితి దాపురించింది. భక్తితో కళ్లకు అద్దుకుని, కళ్లు మూసుకుని ప్రసాదం తినే



భక్తులు, ఇక నుంచి ఆ ప్రసాదాన్ని మొత్తం జాగ్రత్తగా చూసి కానీ, సేవించే పరిస్థితి రావడం అత్యంత బాధాకరం.

# కమిషనరేట్ లో వాహన రిటర్న్ మేళా..





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసులలో పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు తిరిగి అందజేయడంలో విశాఖ నగర పోలీసులు వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నారు. 'వాహన రిటర్న్ మేళా' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారింది.కేసుల విచారణలో భాగంగా స్వాధీనం చేసుకున్న వాహనాలు కోర్టుల్లో విడుదలకు ఆలస్యం కావడం వల్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు,వాహనాలు కూడా పాడై విలువ కోల్పోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యకు పరిష్కారంగా, ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా వాహనాలను తిరిగి అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, మార్గదర్శకత్వంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ నిర్దేశించిన నిబంధనల ప్రకారం రూపొందించారు.వాహన యజమానుల వివరాలను ఆర్టీఓ కార్యాలయం, థర్డ్ ఐ యాప్, పోలీస్ స్టేషన్ రికార్డుల ద్వారా ప్రత్యేక బృందాలు సేకరించాయి. విశాఖ పోలీస్ గ్రౌండ్స్‌లో వాహన రిటర్న్ మేళాను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రెండు విడతలుగా ఈ మేళా విజయవంతరా జరిగింది. గత ఫిబ్రవరి లో తొలి మేళాలో 152 వాహనాలు, ఏప్రల్ లో జరిగిన రెండో మేళాలో 320 వాహనాలు యజమానులకు అప్పగించారు. ఈ రెండు మేళాలకు ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో, మరింత ఉత్సాహంతో సెప్టెంబర్ నెలలో మూడో విడత వాహన రిటర్న్ మేళాను నిర్వహించారు. ఈ సందఠరేగా గత రెండు మేళాల కంటే ఎక్కువగా 346 వాహనాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ స్వయంగా యజమానులకు అందజేశారు. ఈ మూడు విడతల ద్వారా మొత్తం 818 మంది పౌరులు తమ వాహనాలను తిరిగి పొందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాహితమే లక్ష్యంగా చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం విశాఖ నగర పోలీసుల సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది.

# గీతంలో గిరిజన యువ సమ్మేళనం ప్రారంభం

## ఆకట్టుకున్న గిరిజన సంప్రదాయ నృత్యాలు



**విశాఖపట్నం, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 17వ గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమం బుధవారం తేది: 31-12-2025 న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గడ్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గిరిజన యువతకు దేశంలోని సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటు భారతదేశంలో విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం కల్పిస్తూ వారం రోజుల పాటు ఈ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన మై భారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) ఆంధ్రప్రదేశ్ -తెలంగాణ రాష్ట్ర డెఐరక్టర్ అంసుమన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ ఛత్తీస్‌గడ్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డిబ్ల్యూఈ) ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన యువతకు దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూపించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను తెలియజేయడానికి యువ సమ్మేళనం ఉపయోగపడుతుందన్నారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్ వ్యవస్థ ద్వారా గిరిజనులకు కల్పిస్తున్న అవకాశాలను గిరిజన సమాజంలోని అర్హులైన యువత పూర్తిగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక నైపుణ్యాలను సంప్రదాయ జ్ఞానంతో సమన్వయం చేస్తూ అభివృద్ధిలోని అంతరాలను తగ్గించి, స్థిరమైన ఉపాధి అవకాశాలు సృష్టించి, తమ గిరిజన సమాజాల సమగ్ర అభివృద్ధికి యువత దోహదపడాలని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులుగా మాత్రమే కాకుండా, సమగ్రజాతి నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించే మార్పు కారకులుగా గిరిజన యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైభారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) విశాఖపట్నం ఉప డెఐరక్టర్ జి.మహేశ్వరరావు, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కమాండెంట్ సురజ్ ప్రకాశ్ జోషి, హెచ్.పి.సి.ఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ జనరల్ మేనేజర్ పి.విజయకుమార్, వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి రెహమున్నిసా బేగం, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత లీలాప్రసాద్, సెట్విస్ అధికారి ఎమ్.రమ్య, సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న గిరిజన సంప్రదాయ నృత్యాలు: కార్యక్రమంలో భాగంగా ఝార్ఖండ్, ఛత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల గిరిజన యువత సామూహిక సంప్రదాయ నృత్యాల ద్వారా తమ సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించారు. డిజిటల్ యుగంలోను తమ సాంస్కృతిక గుర్తింపును గిరిజన యువత ఎలా పరిరక్షించుకుంటూన్నారో ఈ ప్రదర్శనలు స్పష్టంగా చూపించారు, గిరిజన సంప్రదాయ వేషధారణలో చేసిన ఆత్మీయ సంగీతం, లాయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వేణువు, డప్పులు వంటి సంప్రదాయ వాద్యాలు ఈ ప్రదర్శనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# రోడ్ సేఫ్టీపై పోలీసుల విస్తృత అవగాహన



**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

నూతన సంవత్సర వేడుకల సందఠరేగా రహదారి ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా విశాఖ నగర పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. **"డోంట్ డ్రంకింగ్ అండ్ డ్రైవ్ - విఆర్ హెల్మెట్"** అనే నినాదంతో రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులతో పాటు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాల్గొని వాహనదారులకు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం ఎంత కీలకమో ప్రజలకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎడిసిపి ట్రాఫిక్ ప్రవీణ్ కుమార్, సీఐ అనిల్ నాయుడు, డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాస్, ఎంవీ ఇన్‌స్పెక్టర్ ముప్పిరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. రహదారి భద్రతపై ప్రజల్లో బాధ్యతాభావం పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.అలాగే, జనవరి నెలను రోడ్ సేఫ్టీ మంత్గా నిర్వహించనున్నట్లు తెలిపారు. 2026లో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రచారాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజలు




ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# స్మశాన వాటికల గోడ నిర్మానాలపై అభ్యన్తరం వ్యక్తం చేసిన పీఎంపాలెం స్థానిక ప్రజలు

## 6వ వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో జోన్ 2 కమీషనర్ కు వినతిపత్రం అందచేసిన స్థానికులు



**మధురవాడ, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** పీఎంపాలెంలో ఉన్న హిందూ, క్రిస్టియన్, ముస్లిం, స్మాశానవాటికల చుట్టూ నిర్మిస్తున్న గోడలపై స్థానికులు అభ్యన్తరం వ్యక్తం చేస్తూ బుధవారం జోన్2 కార్యాలయంలో జోన్2 కమీషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు కు 6వవార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేసి విజ్ఞప్తి చేసారు. అనంతరం వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పోతిన ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం హిందూ, ముస్లిం స్మశానానికి మధ్య నిర్మిస్తున్న గోడకు ముందుగా బాబా కళాశాల రహదారి వైపు అనుకొని ఉన్న దక్షిణ వైపు గోడ నిర్మాణం అనంతరం మధ్య గోడ నిర్మించాలని కోరుతున్నామని అన్నారు. ముందు మధ్య గోడ నిర్మించటం వల్ల ప్రవేశ ద్వారాలు సుమారు 3000 నివాసాలు ఉన్న వైపు మరణించిన మృత దేహాలను తీసుకువచ్చి రహదారులపై ఉంచవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఆలా చేయటంవల్ల ట్రాఫిక్ మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. హిందూ స్మశాన వాటికకు గతంలో ప్రవేశ ద్వారానికి గోడ నిర్మాణం పూర్తి చేసారని గేట్ ను మాత్రం అమర్చలేదని ఆ గేట్ అమరిస్తే సరిపోతుందని అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు జోన్2 కమీషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు



శానుకూలంగా స్పందించి సంబంధిత డి ఈ శాంతి రాజు కి సిఫారసు చేసారని అన్నారు. అనంతరం డి ఈ శాంతి రాజు ని కలిసి విజ్ఞప్తి చేశామని ఆయన శానుకూలంగా స్పందించి మళ్ళీ స్మశాన వాటికల గోడల నిర్మాణ పనులను పరిశీలించి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారని అన్నారు.

# ఆనందపురం మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**ఆనందపురం, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** ఆనందపురం మండల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నూతన కమిటీ ఎన్నికలు సొంట్యాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎన్నికల సమావేశానికి ఏపీటీఎఫ్ పూర్వ కార్యదర్శి బి. వెంకటపతిరాజు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, భీమిలి పట్టణానికి చెందిన శ్రీనివాసం ఎన్నికల పరిశీలకులుగా హాజరై కౌన్సిల్ సమావేశాన్ని పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా: జి. గంగాధరుడుప్రధాన కార్యదర్శిగా: పి. రమేష్ఉపాధ్యక్షులుగా: అప్పలనాయుడు, టి. నారాయణరావు, ఎల్. కొండాజీకార్యదర్శులుగా: జి. అప్పారావు, వి. సుదీర్, ఎస్. అప్పన్నబాబు, ఎ. హసీనాజిల్లా కౌన్సిలర్లుగా:యూ. ఈశ్వరరావు, బి. ఈశ్వరరావు, పి. అప్పలనాయుడు, యు. కృష్ణ,బి. శ్రీనివాసరావు, పి. వరహమూర్తిఅకడమిక్ సెల్ కన్వీనర్లుగా:ఎం. ఈశ్వరరావు, కె. శ్రీనివాసరావు, ఎస్. సూర్యనారాయణఆడిట్ కమిటీ కన్వీనర్లుగా:వి. అప్పాజీ, డి. శ్రీదేవి, సి. సాయి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రకళఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటపతిరాజు



మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ఏపీటీఎఫ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించాలి, పీఆర్సీ కమిటీని తక్షణమే నియమించాలి, అలాగే ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

# లక్ష్యంతో కూడిన చదువు అవసరం

## పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి




**ఆనందపురం, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** విజయాన్ని సాధించాలంటే కష్టపడటం తప్ప మరో మార్గం లేదని నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి అన్నారు. ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలలోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్‌వెల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. లక్ష్యంతో కూడిన చదువు చాలా అవసరమని, మంచి ఉద్యోగాలు పొందాలంటే అవసరమైన నైపుణ్యాలను ముందుగానే అలవర్చుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే టాప్ ర్యాంకులు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని, చదవడం, రాయడం, ప్రజెంటేషన్ చేయడంలో నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని, తరగతి గదిలోనే న్యూస్‌పేపర్ చదివే అలవాటు పెంచుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యానికి అనుగుణంగా స్కిల్స్ పెంపొందించుకోవాలని, చదువుతో పాటు ఆన్‌లైన్ కోర్సుల ద్వారా అదనపు జ్ఞానం సంపాదించాలని అన్నారు. జీవితంలో కష్టసుఖాలు సహజమని, ఒత్తిడికి లోనుకాకుండా సహనంతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యతో పాటు మానసిక, శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, తల్లిదండ్రులు మరియు గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో జీవించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయని, యువత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. మానవసేవే మాధవసేవ అని, సమాజంలో అవసరం ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. చేసే ప్రయత్నంలోనే స్వర్గం,నరకం దాగి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని, ఈ సమయంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని అన్నారు. కళాశాల అధినేత పైడి నాయుడు మాట్లాడుతూ, తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినవాడినని, విద్య విలువ తనకు బాగా తెలిసినదని తెలిపారు. చదువే వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదని, గ్రామీణ ప్రాంతాల్లో విలువలతో కూడిన విద్యను అందించి మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోటనీ మాస్టర్ తాత్రాజు అప్పలరాజు ఇచ్చిన మోటివేషన్ స్పీచ్ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీసాల శ్రీనివాసరావు, మీసాల అప్పలరాజు,నిమ్మల అప్పలరాజు, తాత్రాజు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 31, మేజర్న్యూస్:** 2026 నూతన సంవత్సరం సందఠరేగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రొత్త సంవత్సరంలో ప్రజలం దరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. 2025 లో సాధించిన లక్ష్యాలను వివరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల సుమారు రెండు లక్షల యాభై వేల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలలో 255680 మందికి పెన్షన్ల పంపిణీ చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 1300 కోట్ల రూపాయలు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని, 7419 మందికి కొత్తగా పెన్షన్ మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. స్వయం సహాయక సంఘాల గ్రూపులకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా 1300 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. 53 వేల మంది స్త్రీలు వ్యవసాయ, వ్యవసాయ ఇతర రంగాలలో రాణిస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి జిల్లాలో 47961 కోటి రూపాయలు పెట్టుబడులతో 134 భారీ పరిశ్రమలు పనిచేస్తూ 75 వేల 797 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి అన్నారు. 2,89,161 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 46 పరిశ్రమలు వివిధ స్థాయిలో ఉన్నాయని దీని ద్వారా 1,56,000 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. 20 జీ డబ్ల్యూపునరుత్పాదక శక్తి అంచనా సామర్థ్యంతో, రూ. 1,85,00 కోట్ల అంచనా పెట్టుబడితో మరియు 57,000 మంది ఉపాధిని ఆశించే %చీూజ% గ్రీన్ ఎనర్జీకి పునాది వేయబడిందని తెలిపారు. 17.80 మిలియన్ డాలర్ల అంచనా సామర్థ్యంతో, రూ. 69,035 కోట్ల అంచనా పెట్టుబడితో, 55,000 మందికి ఉపాధి కల్పించే ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ అమలులో ఉందని, 2025లో రూ. 2,976 కోట్ల పెట్టుబడితో 4,725 మందికి ఉపాధి కల్పించే 5 పెద్ద %ు% మెగా పరిశ్రమలు స్థాపించబడ్డాయి. 2025లో స్థాపించబడిన పెద్ద %ు% మెగా పరిశ్రమలలో ఏటీసీ టైర్స్, నాగార్జున సిమెంట్స్ లిమిటెడ్, లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ మరియు మెగా ఫుడ్స్ యొక్క దశ %××% మరియు %×××% ఉన్నాయని, 2025లో ఇప్పటివరకు రూ. 233.18 కోట్ల పెట్టుబడితో 19,207 మందికి ఉపాధి కల్పిస్తూ దాదాపు 5000 %మీూవీజు%లు స్థాపించబడ్డాయన్నారు. 2025 నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు సందఠరేగా వివిధ ప్రమోటర్లు రూ. 13,807 కోట్ల అంచనా పెట్టుబడితో 11 అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు మరియు 19,554 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మాకవరపాలెం. కోడూరు, పరవాడ మరియు అచ్యుతాపురంలలో ఎమ్మెస్ ఎం ఇ పార్కులను అభివ ృద్ధి చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర?ంలో స్థాపించబడుతోందని, మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయడానికి ఏ ఎల్ ఈ ఏ పి కి 31.77 ఎకరాలు కేటాయించబడ్డాయని తెలిపారు. జిల్లాలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద కొబ్బరి పీచు విలువ ఆధారిత ఉత్పత్తులు, జీడిపప్పు ప్రాసెసింగ్, పాల ఉత్పత్తులు, మాడుగుల హల్వా, యేటికొప్పాక బొమ్మలు మరియు పవర్ లూమ్ క్లస్టర్‌లను అభివ ృద్ధి చేయడానికి గుర్తించిన్నట్లు తెలిపారు. అభివ ృద్ధి పనుల్లో భాగంగా 135 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 200 కిలోమీటర్ల పొడవైన 1727 సీసీ రోడ్డు పనులు మంజూరు చేయగా, 164 కిలోమీటర్లు పొడవైన 145 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. 65 కిలోమీటర్లు పొడవైన 30 బీటీ రోడ్డు పనులు 37 కోట్ల రూపాయలు మంజూరు చేయగా వాటిలో 25 కిలోమీటర్లు పొడవైన 30 పనులు పూర్తి చేయడమైనది అన్నారు. మండల స్థాయి లీగల్ కౌన్సిలింగ్ కమిటీల ద్వారా జూన్ 2024 నుండి డిసెంబర్ 25 వరకు 12 13 కేసులు స్వీకరించడం జరిగిందని వాటిలో 346 కేసులు పరిష్కరించడం జరిగిందని, 432 కేసులు పెండింగ్లో ఉండగా, రెండు కేసులను జిల్లా స్థాయి కమిటీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందుతున్న జిల్లాకు పరిపాలన సౌలభ్యం కొరకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు అడ్డు రోడ్డు జంక్షన్ కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డివిజన్లో కోటఉరట్ల, అచ్యుతాపురం, ఎలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, రాంబిల్లి మండలాలు ఉంటాయని తెలిపారు. 4,93,826 మంది జనాభా, 1,17,496 హెక్టార్ల విస్తీర్ణం, 173 రెవెన్యూ గ్రామాలు, 191 గ్రామపంచాయతీలు, 152 సచివాలయాలతో డివిజన్ ఏర్పాటు జరిగినట్లు తెలిపారు.